ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +

మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 45 | గురువారం 13 నవంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## ప్రతి పేద కుటుంబానికీ...
# సొంతిల్లు



- తమది పేదల ప్రభుత్వం...
- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం...
- దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు...
- జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు...

**అన్నమయ్య, నవంబర్ 12 :**
తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం మిగతా.. 2లో



## ప్రధాని పరామర్శ
ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ
ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



**న్యూ ఢిల్లీ, నవంబర్ 12 :**
ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించు కుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిల షించారు. వైద్యులు, అధికారులతో (మిగతా 2లో)

## దాడిలో మరోకారు
గుర్తించిన కారుకోసం గాలింపు




**న్యూ ఢిల్లీ, నవంబర్ 12 :**
ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు.

### ఢిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయిల్ బాసట... అవసరమైన సాయం చేస్తామన్న ప్రధాని నెతన్యాహు...
2లో

## కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

- మదనపల్లిలో కిడ్నీ రాకెట్ బహిర్గతం..
- కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు..
- జిల్లా డీసీహెచ్‌ఎస్ కోడలి ఆసుపత్రిలోనే ఈ కిడ్నీ రాకెట్..
- దీని వెనుక పుంగనూరు, మదనపల్లి డయాలసిస్ కేంద్రాల మేనేజర్లు...
- అనుమతి లేకుండానే కిడ్నీలు మార్పు చేశారన్న అభియోగం..
- తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేసిన అధికారులు....




**అన్నమయ్య, నవంబర్ 12 :**
అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ప్లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి (మిగతా 2లో)

## అప్రూవర్‌గా ధర్మారెడ్డి..తెరపైకి వైవీ సుబ్బారెడ్డి

- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం...
- రెండోరోజు విచారణకు హాజరైన ధర్మారెడ్డి...
- ఆనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాలతోనే నిర్ణయాలు...
- విచారణలో మాజీ ఈవో ధర్మారెడ్డి వాంగ్మూలం..?
- ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి... ఇంకా తెరపైకి ఎంతమంది రానున్నారో...



**తిరుపతి, నవంబర్ 12 :**
తిరుమల లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ కొనసాగుతోంది. వైకాపా హయాంలో తితిదే ఈవోగా పనిచేసిన ఏవీ ధర్మారెడ్డి వరుసగా రెండో రోజూ విచారణకు హాజరయ్యారు. మంగళవారం జరిగిన విచారణలో పలు ఆసక్తికర విషయాలను ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు రెండో రోజూ ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు తిరుమల పరకామణి చోరీ ఘటనపై సిట్ విచారణ కొనసాగుతోంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో అధికారులు విచారిస్తున్నారు. రెండోసారి విచారణకు సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తిరుమల వన్‌టౌన్ పీఎస్‌లో ఆయన పనిచేశారు. విచారణకు (మిగతా 2లో)

## ఎగసిపడిన ప్రజా ఉద్యమం

- మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం చేయొద్దు..
- కొత్త పెన్షన్లు ఎవడినాయన ఇస్తాడూ..
- జిల్లా గురించి ప్రశ్నిస్తే బాలకృష్ణ కొడతాడని పలికే భయం
- పదివేలు వందలూ.... నిరుద్యోగ భృతీ ఏదీ...
- తప్పిపోయిన యువతుల్ని ఎప్పుడు తెస్తావ్ పవన్...
- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి....





**పుట్టపర్తి, / నల్లమాడ నవంబర్ 12**
భారీగా హాజరైన వైసీపీ శ్రేణులతో ప్రజా ఉద్యమం ఎగసిపడింది. మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయకూడదంటూ వైసీపీ చేబట్టిన నిరసన కార్యక్రమం బుధవారం నల్లమాడలో నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో బాబా శతజయంతి వేడులకు పుట్టపర్తి ముస్తాబు చేస్తున్న నేపథ్యంలో వైసీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని నల్లమాడలో నిర్వహించారు. ఈసందర్భంగా పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నల్లమాడలోని సత్యమ్మ ఆలయం వద్దనుంచి ప్రధాన దారిలో ర్యాలీ నిర్వహించారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు హెూరెత్తాయి. మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే (మిగతా 2లో)

## ఇద్దరయా ఇద్దరే.

### విధుల నిర్వహణలో రాజీపడని తత్వం

- ఆ అధికారుల రాక జిల్లాకు వరం..
- కలెక్టర్.. ఎస్పీ ఇద్దరి పనితీరుపై ప్రశంసలు...
- సత్యసాయి శతజయంతివేడుకలు
- సక్సెస్ చేసేందుకు నిర్విరామ కృషి



**పుట్టపర్తి, నవంబర్ 12 :**
శ్రీ సత్యసాయి జిల్లాకు ఆ ఇద్దరు అధికారులు రావడమనేది ఒక వరమని చెప్పుకోవచ్చు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్‌ల పనితీరుపై జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. విధుల నిర్వహణలో రాజీపడని తత్వం వున్న అధికారులు పేదల సమస్యలు తీర్చడంలో ఎవరికి వారే సాటి అని చెప్పుకోవచ్చు. ఒకరు రెవెన్యూ పరిధిలోని సమస్యలు, (మిగతా 2లో)

## గంజాయిపై ఉక్కుపాదం

- మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి
- మాదక ద్రవ్యాలపై సైకిల్ ర్యాలీ
- ప్రారంభించిన హెూం మంత్రి అనిత



**అనకాపల్లి, నవంబర్ 12 :**
గంజాయిపై ఉక్కుపాదం మోపామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగహన కల్పించాలని సూచించారు. గంజాయి మత్తులో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్గనిర్దేశర చేశారు. బుధవారం అనకాపల్లి జిల్లాలో హోం మంత్రి వంగలపూడి అనితపర్యటించారు. 'మన భవిష్యత్ – మన చేతుల్లోనే ఉంది'. (మిగతా 2లో)

# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు



(మొదటి పేజి (తరువాయి)

చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ాఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇల్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ్ ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎగసిపడిన ప్రజా ఉద్యమం



(మొదటి పేజి (తరువాయి)

దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానా అంతా అమరావతికి పెడుతూ ప్రజల్ని భ్రమల్లో నెట్టేసి టీడీపీ శ్రేణులు జోబులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వేల కోట్లు అమరావతికి పెడుతూ టీడీపీ పెద్దలు లాభపడుతున్నారుగానీ కేవలం 5వేల కోట్లు వెచ్చించి మెడికల్ కళాశాలలను పూర్తి చేసి పేదలకు వైద్య విద్యనందజేయడంలో చంద్రబాబు వెనకడుగు వేయడం చూస్తే పేదలపై ఆయనకున్న ప్రేమ ఏంటో అర్థమవుతుందన్నారు. పేదలకు సకాలంలో అంద జేయాల్సిన పథకాల గురించి ప్రశ్నిస్తే డబ్బులే లేవు, ఖజానా ఖాళీ అంటూనే వుంటూ టీడీపీ పెద్దలు లాభపడే కార్యక్రమాలను మాత్రం వదలడం లేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా కొత్త పింఛన్లు ఇచ్చేవాళ్లమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్తపింఛన్ల ఊసే లేదన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కేవలం ఫోటోలకు ఫోజులివ్వకుండా అర్హులకు కొత్తపింఛన్లు తీసుకురావడంలో శ్రద్ధ చూపాలన్నారు. పవన్‌కళ్యాణ్ తమ ప్రభుత్వం వున్నప్పుడు 30వేల మంది యువతులు అదృశ్యమయ్యారని ప్రచారం చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి 18మాసాలు కావస్తున్నా ఆ యువతులను ఎందుకు తీసుకురాలేదో చెప్పాలన్నారు. అబద్ధపు మాటలతో చిందులేయడం కాదని ప్రజలకు మంచి చేయడం పవన్ అలవాటు చేసుకోవాలన్నారు. పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరో ఇచ్చిన ఫండ్‌తో ఒక చిన్న పార్కును ఏర్పాటు చేసి ఎనలేని అభివృద్ధి చేసేసామంటూ పబ్లిసిటీ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బాలక్రిష్ణ పదేపదే జిల్లా కేంద్రాన్ని హిందూపురం తీసుకెళ్తామని చెప్తున్నా పల్లెరఘునాథరెడ్డి నోరు విప్పడం లేదన్నారు. ఏమైనా మాట్లాడితే బాలక్రిష్ణ కొడతాడని ఆయనకు భయమన్నారు. ఒకవేళ బాలక్రిష్ణ బలవంతంగా జిల్లా కేంద్రాన్ని హిందూపురానికి తరలిస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గంటల్లోనే తిరిగి జిల్లా కేంద్రాన్ని పుట్టపర్తికే తీసుకొస్తానని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి మహిళకూ రూ 15వందలు, నిరుద్యోగులకు భృతి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పి చంద్రబాబు మోసం చేసారన్నారు. నిరంతరం ప్రజల్ని మభ్యపెడుతూ అబద్ధాలతో కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ఎక్కడికక్కడ గ్రామాల్లో మహిళలు టిడిపి శ్రేణులను ప్రశ్నించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని నిలదీయాలన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డితో పాటు, వైసీపీ రాష్ట్ర నాయకులు టి.డి.క్రిష్ణసుమన్‌రెడ్డి (కిట్టురెడ్డి), ఎంపీపీ సునీతబాయి, నల్లమాడ, పుట్టపర్తి కన్వీనర్‌లు చిట్టిబాల ఆదినారాయణరెడ్డి, రవీనాయక్‌లతో పాటు పలువురు కలసి ఎంపీడీవో కార్యాలయ అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ తన దుకాణం వద్ద ఏర్పాటు చేసిన భోజనాలను హాజరైన వైసీపీ శ్రేణుల ఆరగించి వెళ్లారు. ఈకార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం మోపాం



(మొదటి పేజి (తరువాయి)

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. యువత భవిష్యత్ చాలా ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎన్డీపీఎస్ యాక్ట్ కఠినంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. డ్రగ్స్‌పై ఏపీలో నిఘా పెరిగిందని.. కఠినతరమైన శిక్షలు, చట్టాలు ఉన్నాయని హెచ్చరించారు. గంజాయి రవాణా చేసిన, గంజాయి సేవిస్తున్నా వెంటనే 1972 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం అందగానే పోలీసులు వస్తారని, చట్టపరంగా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత.మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పాయకరావుపేటలో సైకిల్ ర్యాలీని ప్రారంభించారు హోం మంత్రి అనిత. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 25 రోజుల పాటు, సుమారు 500 కిలోమీటర్లకు పైగా సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో పాయకరావుపేటలో విద్యార్థులతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంతగానో అలరించింది. 'మాదకద్రవ్యాలు వద్దు - జీవితమే ముద్దు' అంటూ ఎ÷-లాష్‌మాబ్‌లో విద్యార్థులు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో హోం మంత్రి అనిత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.

# కిడ్నీ రాకెట్ గుట్టు రట్టు

(మొదటి పేజి (తరువాయి)

వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# పేలుడు ఘటన పై ఇజ్రాయిల్ బాసట

## అవసరమైన సాయం చేస్తామన్న ప్రధాని నెతన్యాహు

**న్యూఢిల్లీ, నవంబర్ 12 :**

ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని మరోసారి కలవరపెట్టిన సందర్భంగా ఇజ్రాయిల్ భారత్‌కు మద్దతు తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ' మా ప్రియమైన మిత్రుడు నరేంద్రమోడీకి, భారతదేశంలో ధైర్యవంతులైన ప్రజలకు.. నేను, ఇజ్రాయిల్ ప్రజలు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాద సమయంలో ఇజ్రాయిల్ మీతో బలంగా నిలుస్తుంది' అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భారత్, ఇజ్రాయిల్ పురాతనమైన నాగరికతలు అయినప్పటికీ, అవి ఒకే రకమైన కఠిన పరీక్ష అయిన ఉగ్రవాదంతో బాధపడుతున్నాయి, రెండు దేశాలు ఉగ్రవాదానికి ఎప్పటికీ లొంగిపోవని నెతన్యాహూ అన్నారు. భారత్, ఇజ్రాయిల్ శాశ్వత సత్యాలపై నిలబడే పురాతన నాగరికతలు, దాడులు మన నగరాలను తాకవచ్చు కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేవు, మన దేశాలు వెలుగులు మన శత్రువుల చీకటిని అధిగమిస్తాయి అని ఆయన అన్నారు. ఈ దాడిలో పాకిస్తాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఢిల్లీ మాత్రమే కాకుండా గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో కూడా దాడులు చేయాలని ఈ ఉగ్ర డాక్టర్లు ఎ÷-లాన్ చేశారు. ఆత్మాహుతికి పాల్పడిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భావిస్తున్నారు. ఇప్పటికే మరో ముగ్గురు డాక్టర్లు షహీన్ సయీద్, ముజ్మిల్ షకీల్ గనాలే, అదీల్ రాథర్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. నెతన్యాహుకు ముందు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ కూడా భారత్ దేశానికి సంఘీభావం తెలిపారు. ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్‌లో చనిపోయిన అమాయక బాధిత కుటుంబాలకు ఇజ్రాయిల్ తరుపున సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ కూడా ఈ దాడిని 'హృదయ విదారకమైంది'గా అభివర్ణించారు.

# ఇద్దరూ...ఇద్దరే..!



(మొదటి పేజి (తరువాయి)

ఎరొకరు చట్టపరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపన, విధి నిర్వహణలో వెనకడుగు వేయకుండా సంబంధిత పనిని సకాలంలో పనిచేయాలన్న పట్టుదల ఆ ఇద్దరి అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో జిల్లాకు వున్న కలెక్టర్, ఎస్పీలతో పోల్చుకుంటే వీరిరువురి పనితీరు బ్రహ్మాండంగా వుందని జిల్లా ప్రజలు అభిప్రాయపడుతుండటం గమనార్హం. ఇకపోతే జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వెలసిన భగవాన్ శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. బాబా జన్మదిన మహోత్సవాన్ని విజయవంతం చేసే బాధ్యత భుజాన వేసుకున్న కలెక్టర్, ఎస్పీలు కంటిమీద కునుకు లేకుండా శ్రమిస్తున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర వీవీఐపీలు పుట్టపర్తికి రానున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో రాజీపడని ధోరణిని ప్రదర్శిస్తున్నారు. స్వామివారి శత జయంతికి వీవీఐపీలు, వీఐపీలే కాకుండా హాజరయ్యే భక్తాదులకోసం ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఏర్పాట్లను చేయడంలో ఇప్పటికే పనులు పూర్తి చేయించారు. పుట్టపర్తిలో అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రాముఖ్యతనిచ్చి సక్రమంగా పూర్తి చేస్తున్నారు. రాష్ట్ర మంత్రులు కూడా భగవాన్ సత్యసాయి శత జయంతి వేడుకలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్‌లు ఏర్పాట్లపై పవర్‌ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి మంత్రుల మన్ననలు పొందారు. నేటి నుంచి (13వ తేదీ) నుంచి ప్రారంభం కానున్న సత్యసాయి శతజయంతి వేడుకలను విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదేవిధంగా శత జయంతి వేడుకలు ఎటువంటి విఘ్నాలు ఎదురుకాకుండా విజయవంతంగా పూర్తవ్వాలని కోరుకుంటూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదర్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌లు అనునిత్యం ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ విధి నిర్వహణలో బుల్లెట్‌లాగా దూసుకెళ్లాలని ఆశిద్దాం..

# ప్రధాని పరామర్శ

(మొదటి పేజి (తరువాయి)



మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# తెరపైకి వైవీ సుబ్బారెడ్డి

(మొదటి పేజి (తరువాయి)

పలువురు తితిదే అధికారులు కూడా హాజరయ్యారు. ఇకపోతే టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్లు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలెబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్లు ధర్మారెడ్డి బాంబు పేల్చారు. కాగా కల్తీ లడ్డూ కేసులో వైవీ సుబ్బారెడ్డి తర్వాత మరెంతమంది తెరపైకి వస్తారోనన్నది ప్రశ్నార్థకం

# ఎగ్జిట్ పోల్స్‌పై మాకు విశ్వాసం లేదు

## బీహార్‌లో మాకే అధికారం

## మహాకూటమి సిఎం అభ్యర్థి తేజశ్వి

**పాట్నా, నవంబర్ 12 :**

బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఎ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తేజస్వియాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6-7 అయినా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబడ్డారు. ఓటింగ్ ఇంకా జరుగుతుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేము తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు అని అన్నారు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి. ఈ సర్వేలను చూపిస్తున్న వారిలో ఎవరినైనా ఈ సర్వేలను ఏ నమూనా ప్రకారం చేశారని అడిగితే వారు చెప్పలేరు. ఎందుకంటే ఇలాంటి సర్వేలు చేసినా అవి ఇంకా బయటకు వెల్లడవ్వలేదు అని తేజస్వియాదవ్ విలేకరులతో అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మహాగట్బంధన్ ప్రజాభిప్రాయం సేకరించింది. మాకు సానుకూలంగా ఉంది. ఈ ఎన్నికల్లో 1995 ఫలితాల కంటే మెరుగ్గానే ఉండొచ్చు. బీహార్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఎన్‌డిఎకి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారు. మహాగట్బంధన్‌నే గెలుస్తుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి. నవంబర్ 18న సిఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని నేను గతంలోనే చెప్పాను అని తేజస్వి పునరుద్ఘాటించారు.రు.

# ఢిల్లీ పేలుళ్లపై జైషే మహ్మద్ ప్రమేయం దర్యాప్తు సంస్థల అనుమానం

**న్యూ ఢిల్లీ, నవంబర్ 12 :**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేడని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. హుండాయ్ ఐ20 కారులో నవంబర్ 10న జరిగిన పేలుడులో మృతుల సంఖ్య 12కు చేరింది. ఈ దారుణ ఘటన వెనుక జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు ఆధారాలు వెలుగుచూస్తున్నాయి. మసూద్ అజార్ (56) పాక్ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇండియాలో అనేక ఉగ్రదాడులకు జైషే పాల్పడింది. అజార్‌ను భారత ఏజెన్సీలు గతంలో పట్టుకున్నప్పటికీ ఎయిర్ ఇండియా ఐసీ814 హైజాకింగ్ తరువాత అతన్ని విడిచిపెట్టారు. 1999 డిసెంబర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు ఢిల్లీ నుంచి ఖాట్మండు వెళ్తున్న ఐసీ814 విమానాన్ని హైజాక్ చేసి అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా అఫ్ఘానిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. బందీల విడుదలకు ప్రతిగా అజార్, మరో ఇద్దరు ఉగ్రవాదులను ఇండియా విడిచిపెట్టింది. ఆ తర్వాతే 1999-2000లో జైషే మహ్మద్ సంస్థను అజార్ స్థాపించాడు. పాకిస్థాన్ నుంచి ఈ ఉగ్రసంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. 2001లో పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 పుల్వామా దాడిలో మసూద్ ఆజార్ ప్రమేయం ఉంది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 9 ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం కాగా, 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆయన పెద్ద సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఇందులో ఉన్నారు. అజార్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. తన కుటుంబసభ్యులు



చనిపిపోయినందుకు తాను బాధపడటం లేదని, తాను కూడా వారితో చనిపోయి ఉంటే బాగుండేదని అజర్ అప్పట్లో వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో భారత్‌పై దాడులు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశాడు. కాగా, జైషే ఉగ్రవాద సంస్థ కొత్తగా జమాత్ ఉల్-మోయినాత్ అనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది. మహిళలను ఇందులో రిక్రూట్ చేసుకుని ఉగ్రవాదంపై శిక్షణ ఇస్తోంది. గత నెలలో పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్య అఫిరా బీబీ ఈ సంస్థ అడ్వయిజరీ కౌన్సిల్‌లో చేరింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయూద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

## ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా సిద్ధి అభిదాబీ

**తాడిపత్రి, నవంబర్ 12:**
స్థానిక 11వ వార్డు మునిసిపల్ ఉర్దూ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సిద్ది అభిదాబీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 138వ జయంతి సందర్భంగా ఈనెల11న తమ్ములపల్లి కళాక్షేత్రంలో స్టేట్ ఉర్దూ అకాడమీ, మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్టుమెంట మైనారిటిస్ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా విద్యాదినోత్సవంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ టీచర్ అవార్డులను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రధానం చేశారు. ముస్లిం మైనార్టీ లీడర్ ఫరూక్ సిద్ధి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా అవార్డును సిద్ధి అభిదాబీకి అందజేశారు. అనంతపురం జిల్లా నుండి అవార్డుకు తనను ఎంపిక చేసిన డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (ఉర్దూ) దావుద్‌కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలి అవార్డును అందుకుంటున్న సిద్ధి అభిదాబీ

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ
### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి నవంబర్ 12:**
పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో బుధవారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొని 1,24,50,000 వ్యయంతో నిర్మాణం చేపట్టే పనులకు భూమి పూజల చేశారు. భగతసింగ్ నగర్ వాటర్ ట్యాంక్ పక్కన ఎక్సుటెన్షన్ రోడ్స్, డ్రైనేజీ పనులకు 12.5 లక్షలు వ్యయంతో భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సంజీవ్ నగర్ లోని సాయిబాబా ఆలయం దగ్గర 34 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం దగ్గర 18 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నంద్యాల రోడ్డు నందు విశాల్ మార్ట్ వెనక భాగంలో 36 లక్షల వ్యయంతో తాగునీటి పైప్లైన్ కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జయనగర్ కాలనీలో 24 లక్షల ఎక్స్టెన్షన్ రోడ్స్ కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు .


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## ఎంఆర్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్‌కు ఘన సన్మానం

**గుత్తి, నవంబర్ 12:**
పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో బుధవారం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుత్తికి చెందిన అంజన ప్రసాద్‌ను గుత్తికి చెందిన పలువురు ఘనంగా పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆబ్బెదొడ్డి కాసిరావు, కోటేశ్వరరావు, గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు వెంకటరామిరెడ్డి, గుత్తి సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, బీజేపీ నాయకులు రంగరాజు, తిమ్మారెడ్డి, వెంకప్ప, అస్లాం బాషా, ప్రేమ్, రమిజా కంప్యూటర్స్ నిజాం, సామజిక కార్యకర్తలు శ్రీధర్, బాచి నాగేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి రామదాసు , బండల రామాంజినేయులు, ఆబ్బెదొడ్డి లాలేప్ప, అడవిరాముడు, అరటిపండ్ల చంద్ర, ఓబులేసు ,నాగదాని ఓబులేసు, శ్రీపురం రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు .


అంజన్ ప్రసాదు సన్మానిస్తున్న ప్రజా సంఘాల నాయకులు


జక్కలచెరువు ఎంపీ పాఠశాలను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

## జక్కలచెరువు పాఠశాల తనిఖీ

**గుత్తి, నవంబర్ 12:**
గుత్తి మండల పరిధిలోని జక్కలచెరువు ఆర్ఎస్‌లోని పాఠశాలను బుధవారం జిల్లా ఎ.ఎస్.ఓ. పి. వేణుగోపాల్ , బి. రామనారాయణ స్వామి (ఏ.ఎస్.ఓ కన్నడ) సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించి, వారి సమగ్రాభివృద్ధి కోసం ఉపాధ్యాయులకు పలు మార్గదర్శక సూచనలు అందించారు. అలాగే జాదూయి పితారా అభ్యసన సామాగ్రిని సక్రమంగా వినియోగించి పిల్లలలకు అత్యుత్తమ విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రథమ కో ఆర్డినేటర్ లక్ష్మణ్, హెడ్ మాస్టర్ కె. కేశవనాయుడు, మరియు ఉపాధ్యాయ్యినులు కళ్యాణి సుప్రియ నాగరత్న రామాంజినమ్మ పాల్గొన్నారు.



జక్కలచెరువు ఎంపీ పాఠశాలన తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

# గుత్తిలో ఎన్టీఆర్ గృహాలు ప్రారంభం

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**గుత్తి, నవంబర్ 12:**
గుత్తి మండల కేంద్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాని కి సంబంధించిన గృహాలను బుధవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కలెక్టర్ ఆనంద్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని నేమతాబాద్ లో నూతన నిర్మించిన ఎన్టీఆర్ గృహ పథకానికి సంబంధించిన గృహాలను వారు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 2014 నుంచి 2019 మధ్యలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుపేదలకు ఇల్లు అందించాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ గృహాలను నిర్మించడం జరిగింది కానీ 2019లో గవర్నమెంట్ కోల్పోయిన తర్వాత ఎన్టీఆర్ గృహాల నిర్మాణం ఆగిపోయింది జగన్ 2019లో గెలిచినా అప్పటి జగన్ ప్రభుత్వం మళ్లీ ఎన్టీఆర్ గృహాల వైపు కూడా చూసిన పాపన పోలేదు మళ్లీ తిరిగి 2024 లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచేందుకు ఈరోజు మూడు లక్షల రూపాయల ఎన్టీఆర్ గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఈ సందర్భంగా పేదల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లబ్ధిదారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే ఎంపీ జిల్లా కలెక్టర్ తదితరులు


ఎన్టీఆర్ స్వగృహ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ జిల్లా కలెక్టర్. మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్

# గుత్తిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

### ఎంపి అంబికా లక్ష్మీనారాయణ.. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**గుత్తి, నవంబర్ 12:**
గుత్తి మండల పరిధిలోని వేరువేరు ప్రాంతాల్లో జరిగిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలను బుధవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మంజూరు చేసిన 20 లక్షల రూపాయలతో పట్టణ శివారులోని అనంతపురం రోడ్ లో గల పెట్రోల్ బంక్ వద్ద నుండి నిర్మించి తలపెట్టిన పైపులైన్ నిర్మాణ పనులను వారు భూమి పూజ చేసి ప్రారంభించారు. అందులో భాగంగానే గుత్తి మండల పరిధిలోని కరటికొండ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించి 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పార్లమెంటు సభ్యులకు ఎమ్మెల్యేలకు వారి వారి నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తూ అభివృద్ధి సహకరిస్తున్నాడు అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా వాటిని క్రమం తప్పకుండా నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు కరటికొండ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకురాలు డాక్టర్ హిమబిందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాటికొండ సూర్య చంద్ర నాయుడు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జక్కలచెరువు చైర్మన్ చికెన్ సీనా తో పాటు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కలెక్టర్ ఆనంద్‌ను సన్మానించిన నాయకులు


అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# గుత్తి కోటపైకి రోడ్డు మార్గం పరిశీలన

### జిల్లా కలెక్టర్ ఆనంద్.. స్వాగతం పలికిన గుత్తి కోట సంరక్షణ సమితి టీం సభ్యులు..

**గుత్తి, నవంబర్ 12:**
ప్రముఖ చారిత్రక కట్టడమైన గుత్తి కోటను బుధవారం అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ బ్రిటిష్ సిమెంట్రీ లోని దత్త మండలాల కలెక్టర్ సర్ థామస్ మన్రో సమాధిని సందర్శించారు. తరువాత గుత్తి కోటకు రోడ్డు మార్గం సంబందించిన మ్యాప్ ను పరిశీలించారు. ఎక్కువ పర్యటకులు వచ్చే విదంగా రోడ్డు మార్గం కోట పై వరకు వెళ్లేలా తక్కువ ఖర్చులో పురాతన కట్టడాలని తీయకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని పురావస్తు, రెవిన్యూ, మునిసిపల్ అధికారులను 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం తహసీల్దార్ పుణ్యవతి, గుత్తి మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్, సమితి గౌరవ సలహాదారులు సూర్య నారాయణ రెడ్డి, బాబా సాహెబ్, యువజన సమితి కన్వీనర్ హెచ్. ఎం. జీలాన్, పురా వస్తు శాఖ సిబ్బంది ఎం. టి.ఎస్ చంటి, ఆంజినేయులు, చైతన్య, మునిసిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


గుత్తి కోటను సందర్శిస్తున్న కలెక్టర్ ఆనంద్


గుత్తి కోట రోడ్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తదితరులు


ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని కలిసిన రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి

## ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని కలిసిన రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి

**తాడిపత్రి, నవంబర్ 12:**
పట్టణంలోని జేసీ స్వగృహంలో బుధవారం రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, అడ్వకేట్ సావిత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు, బీజేపీ నేతలు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కనేకల్ మండల టీడీపీ కన్వీనర్‌గా అక్కిరెడ్డి వన్నారెడ్డి

**కనేకల్, నవంబర్ 12:**
కనేకల్ మండల నూతన కన్వీనర్‌గా ఎర్రగుంట అక్కిరెడ్డి వన్నారెడ్డి నియామకం. కనేకల్ టిడిపి మండల కన్వీనర్ గా నన్ను ఎన్నుకున్నందుకు రాయదుర్గం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వన్నారెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ ని నమ్ముకున్నందుకు కార్యకర్తలకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు శుక్రవారం 14వ తేదీన సాయంకాలం 3 గంటల సమయంలో రాయదుర్గంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి శ్రీ మద్దనేశ్వర స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ తదుపరి ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి తెలుగుదేశం పార్టీ నాయకులు అనేకల్ మండలం పెద్దలు కార్యకర్తలు శ్రేయోభిలాషులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులు వన్నారెడ్డి అభిమానులు పిలుపునిచ్చారు.



## యువ నాయకుడు ప్రసన్నకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**అమరాపురం, నవంబర్ 12:**
అమరాపురం మండలం నిద్ర గట్ట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు ప్రసన్నకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు కాంత్ రాజు స్వగృహంలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. విచ్చేసిన వారికి స్వీట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు కాంతరాజు కుటుంబ సభ్యులు కూతురు ఐశ్వర్య, కొడుకు అక్ష, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు యువకులు పవన్ , మను, మారుతి, తేజ, పవన్, దిలీప్, కుమార్, లింగరాజు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు


ప్రసన్నకుమార్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు హల్కూర్ కాంతా రాజు

## నాగాభరణ అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, నవంబర్ 12:**
పెన్నా పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా 22వ రోజున బుధవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి నాగాభరణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి క్షీరాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు గావించిన అనంతరం స్వామి వారికి కుంకుమతోను, నాగాభరణంతోను, విశేష పుష్పాలతో సుందరంగా అలంకరణ చేశారు. అనంతరం కార్తీక మాసం ఉత్సవాలలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలు నడుమ గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.


నాగాభరణ అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

# గ్రామ రెవెన్యూ సంఘం అధ్యక్షులుగా మొహద్దీన్ బాష

**తనకల్లు, నవంబర్ 12:**



తనకల్లు మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామ రెవిన్యూ అధికారుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై చర్చించి రెవెన్యూ సంఘం అధ్యక్షునిగా మల్లి రెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ అధికారి మొహద్దీన్ బాషను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పుప్పాల గంగాధర్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



స్థలం పరిశీలిస్తున్న సచివాలయ సిబ్బంది స్థానిక టిడిపి నాయకులు

## ఎన్టీఆర్ గృహ పథకం లబ్ధిదారుల ఇంటి స్థలం పరిశీలన

**అగళి, నవంబర్ 12:**
మండల పరిధిలోని కొమరేపల్లి పంచాయతీ కదిరేపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలం పట్టా మంజూరు కోసం బుధవారం సచివాలయం సిబ్బంది జిపిఎస్ చేసి పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పి -4ని ప్రైవేటీకరణ అనడం వైయస్సార్సీపి నాయకుల అవివేకం

*మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పకెంచప్ప యాదవ్..*

**అగళి, నవంబర్ 12 :**
కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి–4 మోడల్ (పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్ట్నర్షిప్) విధానాన్ని అర్థం చేసుకోక పోవడం వైస్సార్సీపీ నాయకుల అవివేకం అని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పకెంచప్ప యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేట్ పరం అంటూ రాష్ట్ర ప్రజల్ని వైస్సార్సీపీ నాయకులు మభ్యపెడు తున్నారన్నారు. పి–4 మోడల్ అంటే వైస్సార్సీపీ నాయకులకు అర్థం తెలుసా అన్నారు. గడిచిన వైస్సార్సీపీ అధికార సమయంలో రాష్ట్ర ఖజానాను కొల్ల కొట్టిన ఈ వైసీపీ నాయకులు మరలా అపద్ధపు మాటలతో జనం మధ్యలోకి వస్తున్నారన్నారు. రాష్ట్ర ఖజానాను గాడిలో పెట్టడానికి కూటమి నాయకత్వం పి 4 విధానాన్ని తేవడం జరిగిందన్నారు. పి 4 మోడల్ విధానం లో చేతనైతే వైస్సార్సీపీ వారుకూడా పాలుపంచు కోవచ్చని ఆహ్వానం తెలుపుతున్నామన్నారు వైద్య కళాశాలల నిర్మాణం అంటూ పైన పటారం లోపల లొటారం అన్న చందంగా పనులు చేసి మమ అనిపించిన గత వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటై అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక వైకాపా నాయకులు దిగజారుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు.



## నేడు బసవన్నపల్లిలో కోటి సంతకాల కార్యక్రమం


*వైకాపా పంచాయతీ కన్వీనర్ శివకుమార్..*

**అమరాపురం, నవంబర్ 12:**
మండల పరిధిలో బసవన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఉదయం 11 గంటలకు కోటి సంతకాల కార్యక్రమం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం పై వ్యతిరేకిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అయినదనీ బసవన్న పల్లి పంచాయతీ కన్వీనర్ శివకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప విచ్చేయుచున్నారు, కావున అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిసి విభాగం హలకూరు కాంతరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్ మరియు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

*శ్రీ వాల్మీకి సేవా సమితి గుడిబండ అధ్యక్షులు డి. కరుణాకర్..*



**అమరాపురం నవంబర్ 12:**
గుడిబండ గ్రామంలో గురువారం ఉదయం వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ మహోత్సవం వైభవంగా జరగనున్నట్లు శ్రీ వాల్మీకి సేవా సమితి గుడిబండ పంచాయితీ అధ్యక్షులు డి. కరుణాకర్ పేర్కొన్నారు. శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు గుడిబండ అమరాపురం మండలములోని వాల్మీకి సోదరులు, తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

# పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం

**ప్రైవేటీకరణను ఆపేంతవరకు ఉద్యమం ఆగదు.**
**నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ..**
**బీసీ విభాగం రాష్ట ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు..**
**జడ్పీటీసీ అనంతరాజు ..**

**రోళ్ల, నవంబర్ 12 :**
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం మడకశిర పట్టణంలో నిర్వహించిన ప్రజా ఉద్యమానికి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ప్రైవేటీకరణను ఆపేంతవరకు ఉద్యమం ఆగదని నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప,రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ విభాగం హాలుకూరు కాంతరాజు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మడకశిరలో ని శ్రీ వాల్మీకి సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ చేపట్టారు. మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.



మాట్లాడుతున్న రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు హాలకూరు కాంతరాజు



సమావేశంలో మాట్లాడుతున్నజడ్పీటీసీ అనంతరాజు

ఈసందర్భంగా ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు, రొల్ల జడ్పిటిసి అనంతరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ లు,మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రవే టికరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ లు ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్ లు వైయస్ఆర్సీపీ పార్టీ వివిధ విభాగంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఐదు మండలాలకు చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటుకరణ ప్రజా ఉద్యోగంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు హల్కూర్ కాంతరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అశ్వత్ నారాయణ,రోళ్ల మండల కన్వీనర్ నరసింహరెడ్డి, గుడిబండ మండల కన్వీనర్ డిఎల్ యంజార్ గౌడ్, నియోజకవర్గ జె సి ఎస్ కన్వీనర్ నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి మంజునాథ్, జిల్లా జాయింట్ కార్యదర్శి రవికుమార్, నాయకులు ఎర్రగుంటేశ్వర, సోమశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నార. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం పరిశీలకులు రఘునాథ్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ విభాగం హలుకూరు కాంతరాజు మడకశిర నియోజకవర్గం సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ లు,జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





మెడికల్ కళాశాల ప్రైవేవీకరణకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా నాయకులు.
నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఈరలక్కప్ప, హాలకూరు కాంతరాజు

## అయోధ్య శ్రీ రాముడిని దర్శించుకొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**రోళ్ల, నవంబర్ 12 :**
మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అయోధ్య శ్రీ రామ మందిరాన్ని దర్శించుకొన్నారు. ఏకపత్నీవ్రతుడు శ్రీ రాముల వారిని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులు సందర్శించారు గత మూడు రోజులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కర్ణాటక ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్న విషయం తెలిసిందే. ఎప్పుడు మడకశిర నియోజకవర్గం తోపాటు పార్టీ అభివృద్ధి కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు.



అయోధ్యలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబం

# భూముల రీసర్వేపై అపోహాలు వద్దు

**రైతన్నల భూ సమస్యలను పరిష్కరించి హక్కులు కల్పించడం..**
**సర్వే సెటిల్మెంట్స్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోనాంకి కుర్మనాథ్..**

**బత్తలపల్లి, నవంబర్ 12:**
రీసర్వే పై రైతులకు ఎటువంటి అపోహాలు అవసరం లేదని, భూ సమస్యలను పరిష్కరించి, భూములపై హక్కు కల్పించేందుకే ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని రీసర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ డైరెక్టర్ రోనంకి కుర్మానాథ్ అన్నారు. బుధవారం మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ పనులను ఆయన జిల్లా సర్వే అధికారి కుమారి విజయశాంతి బాయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కరించి రైతులకు భూహక్కులు కల్పించేందుకు దాదాపు 100 ఏళ్ల తరువాత ప్రభుత్వం రీసర్వే కార్యక్రమం చేపట్టిందన్నారు. రైతుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రీసర్వే పథకం చేపట్టిందన్నారు. గతంలో చైను ద్వారా కొలతలు కొలవడం జరిగిందని ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆధునిక పరికరం ద్వారా కచ్చితమైన హద్దులు గుర్తించడం జరుగుతుందన్నారు. రీ సర్వేపై రైతులకు ఎటువంటి అపోహాలు అవసరంలేదని ఎటువంటి అభ్యంతరం ఉన్నా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కొత్త సర్వే నంబర్లు ప్రకారం కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు, టైటిల్ కీమ్లు ఇవ్వడం జరుగుతుంద న్నారు. సర్వేలో రైతులందరూ పాల్గొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే మీ గ్రామంలోనే సర్వే అదికాదులు ఉంటారని ఏదైనా సమస్యలుంటే వారికి వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు. రిసర్వే అధికారులు కూడా రైతులకు అర్థమయ్యేలా వివరించి అవగాహన తీసుకు రావాలని అన్నారు. ఆనంతరం గ్రౌండ్ ట్రూతింగ్ పనులు సంబందించిన సమస్యల గురించి సర్వే బృందం చేసిన సర్వే పనుల నాణ్యతను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత, ధర్మవరం ఉప సర్వే ఇన్స్పెక్టర్ మురళికృష్ణ, సర్వే డిటి షణ్ముక్ కుమార్,మండల సర్వేయర్ జోసెఫ్, విర్ఓలు దాదాపీర్, ముత్యాలన్న గ్రామ సర్వేయర్లు కాసిం, సోనియారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఈదుల ముష్టురులో జరుగుతున్న రీ సర్వేను సమీక్షిస్తున్న అధికారులు

## రైతులు యాజమాన్య సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

**వ్యవసాయ అధికారి నాగరాజు..**

**అగళి, నవంబర్ 12 :**
మండల పరిధిలోని దాసే గౌడనహల్లి, ముక్కడంపల్లి గ్రామాలలో ఇరిగేపల్లి, ఇరిగేపల్లి గొల్ల హట్టి, గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులతో మాట్లాడుతూ రాగి, మొక్కజొన్న పంట కోత అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఈ రబీ సీజన్లో వేసుకునే వివిధ రకాల పంటలలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు,వ్యవసాయ , అనుబంధ శాఖలకు సంబంధించిన వివిధ రకాల పథకాల గురించి,ఈ పంట నమోదు గురించి నానో యూరియా,నానో డి ఏ పి ప్రాముఖ్యత,జిప్సమ్, దాని ఉపయోగాలు దాన్ని ఎలా వాడాలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది, రాగి,మొక్క జొన్న, ఉలవ,కంది,పూల పంటలను రైతులతో కలిసి సందర్శించి ఆ పంటలలో పాటించవలసిన నూతన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ పద్ధతులను చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతుసోదరులు, ప్రజాప్రతినిధులు,రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.




ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నాగరాజు



ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నాగరాజు



ఆందోళన చేపట్టిన మలకవేముల వాసులు

## రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజల ఆందోళన

**మలకవేముల క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ధర్నా**

**ముదిగుబ్బ, నవంబర్ 12 :**
ముదిగుబ్బ మండల పరిధిలోని మలకవేముల క్రాస్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు. కాశిరెడ్డినాయన ఆశ్రమం నుండి బస్టాండ్ కూడలి వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల రోడ్డు చెదిరిపోవడం, గోతులు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత కొంతకాలంగా రోడ్డు మరమ్మత్తుల పేరుతో అధికారులు కేవలం మట్టి, కంకరపొడి మాత్రమే చల్లారని దానిపై తారు వేయలేదని అన్నారు. దాంతో రాకపోకల సమయంలో దుమ్ము, ధూళి ఇళ్లలోకి చేరి ప్రజలు, మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రోడ్డు పునర్నిర్మాణం కోసం అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా సమాచారం అందుకున్న పట్నం పోలీస్ స్టేషన్ పోలీసులు, స్థానిక కూటమి నాయకులు బండి మల్లికార్జున, మదాసు గంగాధర, ఈశ్వరయ్య అక్కడకు చేరుకొని ప్రజలకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపచేశారు. అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన అక్కడ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## దళిత, గిరిజన, మైనార్టీల ఆత్మగౌరవం కోసం ఉద్యమం

**సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ..**

**బత్తలపల్లి, నవంబర్ 12:**
వెనుకబడిన కులాలైన దళితులు గిరిజన, మైనార్టీలపై నిరంతరం జరుగుతున్న దాడులను ఖండిస్తూ, వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ దళితుల, గిరిజనుల,మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా,అదేవిధంగా జనగణలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న జిల్లా, మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుళ్లాయప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ఓబులేష్,సన్న పెద్దన్న,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, నారాయణ,సత్యప్ప,నాగభూషణ, రమీజా,నారాయణమ్మ, లక్ష్మీనారాయణ, వెంకటప్ప,ఆదెప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



సిపిఐ మండల కార్యవర్గ సమావేశానికి హాజరైన నాయకులు, ప్రజలు

## సంగాలలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, నవంబర్ 12:**
ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన వేరుశనగ పంటలో పంటల దిగుబడి అంచనా కొరకు అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. బుధవారం మండలంలోని సంగాల గ్రామంలో ఏఈఓ శ్రీనివాసులు ఆద్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 53–1లో నాగేంద్రమ్మ సాగు చేసిన వేరుశనగ పంటలో 5%ఇ%5 మీటర్ల కొలతలతో పంటకోత ప్రయోగాలను అధికారులు నిర్వహించారు. ఇందులో మూడు కేజీల 800 గ్రాములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రయోగాలను జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిక్స్ అధికారి కార్యాలయం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజి నాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఎ హరిప్రియ, వీఏఏ చిగిచెర్ల నాగార్జున , పలువురు రైతులు పాల్గొన్నారు.



పంట కోత ప్రయోగాలను నిర్వహిస్తున్న అధికారులు

## జిల్లా స్థాయి ఖోఖోలో మెరిసిన అనన్య

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన కోడవాండ్లపల్లి హైస్కూల్ విద్యార్థిని**

**ముదిగుబ్బ, నవంబర్ 12:**
అనంతపురంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కోకో క్రీడా పోటీల్లో ముదిగుబ్బ మండలం కొడవాండ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అనన్య తన అద్భుత ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంది. 9వ తరగతి చదువుతున్న అనన్య ఎస్జిఎఫ్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి రాష్ట్ర స్థాయి కోకో క్రీడా పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.రాశినేని రామానాయుడు, పిఈటి శాంతిలింగం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిని అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ... అనన్య ప్రతిభ పాఠశాలకు గర్వకారనమన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఆమె విజయం సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు పల్నాడులో జరగనున్న నేపథ్యంలో పాఠశాల సిబ్బంది, సహవిద్యార్థులు, గ్రామస్థులు అనన్యకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె భవిష్యత్తు విజయాలపై నమ్మకం వ్యక్తం చేశారు.



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన అనన్య

## బివిఫ్ కర్నూలు జిల్లా కన్వీనర్‌గా బొగ్గుల అనుమన్న



**ఎమ్మిగనూరు, నవంబర్ 12:**
బియస్పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బహుజన సమాజ్ పార్టీ అనుబంధ సంస్థ బహుజన వాలంటరీ ఫోర్స్ కర్నూలు జిల్లా కన్వీనర్‌గా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన బొగ్గుల అనుమన్నను నియమించారు. ఎమ్మిగనూరు తాలూకా బీవీఫ్ కన్వీనర్‌గా వీరపోగు లక్ష్మన్నను నియమించచారు. ఎమ్మిగనూరు బియస్పి కార్యాలయలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా బియస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులంతా రాజ్యాధికారం దిశగా నడవాలన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక్కరైనా బివిఎఫ్‌లో పనిచేయాలన్నారు. పూలే, అంబేద్కర్, కాన్సీరాం ఆలోచన విధానానికి మనమందరం దోహదపడాలని, బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే బహుజనులంతా నిజమైన స్వేచ్ఛ సమానత్వమును చూడగలరన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన బహుజన వాలంటరీ ఫోర్స్ కర్నూలు జిల్లా కన్వీనర్ బొగ్గుల అనుమన్న, బహుజన వాలంటరీ ఫోర్స్ తాలూకా కన్వీనర్ వీరపోగు లక్ష్మన్నను అభినందించిచారు. బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బియస్పి కర్నూలు జిల్లా అధ్యక్షుడు సామేలు, బియస్పి ప్రధాన కార్యదర్శి రామలింగ బియస్పి ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంద్రి బంగారప్ప, బియస్పి ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు కొమ్ము రమేష్, బియస్పి ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు గర్జి ప్రసాద్ మరియు బిఎస్పి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



బొగ్గుల అనుమన్నకు నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

### దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్..

**పెద్దకడబూరు, నవంబర్ 12 :**
రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ తీసుకువచ్చి 7 కళాశాలలను పూర్తి చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందేమోనని భయంతో పీపీపీ పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని మండిపడ్డారు. పీపీపీ విధానం ద్వారా పేదలకు వైద్య విద్యను, ఉచిత వైద్యాన్ని దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు చేసుందని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దొడ్డిమేకలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## 30 శాతం ఐఆర్‌ను తక్షణమే ప్రకటించాలి

### ఏపీటీఎఫ్ డిమాండ్ ..


**పెద్దకడబూరు, నవంబర్ 12 :**
30 శాతం ఐఆర్ ను తక్షణమే ప్రకటించాలని నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య మండల అధ్యక్ష, కార్యదర్శులు మురళీ కృష్ణ, వీరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకడబూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. జూలై 1, 2023 నుంచి అమలు కావాల్సిన 12వ పీఆర్సీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి తక్షణమే 12వ వేతన కమిషన్ ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బి. వీరేష్, గౌరవ అధ్యక్షులుగా ఎంసీ ఉరుకుందు, మండల కార్యవర్గ సభ్యులుగా జహీర్, అబ్బాస్, బసవరాజు, జేబీ కృష్ణ, గణేష్, రజబ్ సాహెబ్, కనికే వీరేష్, నాగరాజు, జగదీష్, మధు, రాజేష్ బాబు, గోపాల్, యువరాజును ఎన్నుకున్నారు.



ఏపీటీఎఫ్ నూతన మండల కమిటీకి ఎన్నికైన సభ్యులు ప్రమాణం చేస్తున్న దృశ్యం

## 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### లైబ్రేరియన్ ఆశాజ్యోతి..



**పెద్దకడబూరు, నవంబర్ 12 :**
పెద్దకడబూరు గ్రామంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ ఆశాజ్యోతి బుధవారం తెలిపారు. అక్షర సమాజం పుట్టిన నాటి నుంచి గ్రంథాలు జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలుగా మానవ పరిణామాన్ని ఆవిష్కరిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రంథాలయాలు ఆ లక్ష్యాలను మరింతగా వివరిస్తూ వివేకవంతమైన తరాన్ని రూపొందించడంలో అవిరామ కృషిని కొనసాగిస్తున్నాయని తెలిపారు. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయడం, నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా, పౌరగ్రంథాలయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలలో బాలల దినోత్సవం నిర్వహించడం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, పుస్తక పఠన ప్రాముఖ్యత వివరించడం జరుగుతుందన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ గురించి గుర్తు చేయడం, 17న కవిసమ్మేళనాలు, సెమినారులు, రచయితల సందేశాల వివరించడం జరుగుతుందన్నారు. 18న విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ మరియు క్రీడలు పోటీలు నిర్వహిస్తామన్నారు. 19న మహిళా దినోత్సవం, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పుర ప్రముఖులు, సీనియర్ సిటిజన్స్, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## టీడీపీ ఇన్‌చార్జ్ సహకారంతో రహదారి గుంతలకు గ్రావెల్

**పెద్దకడబూరు, నవంబర్ 12 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల, హెచ్ మురవణి ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దొడ్డిమేకల గ్రామ సమీపంలోని వంక బ్రిడ్జ్ కూడా శిథిలావస్థకు చేరింది. దీంతో దాదాపు మూడు గ్రామాల నుంచి పెద్దకడబూరులోని ఆదర్శ పాఠశాలకు వందలాది మంది విద్యార్థులు వస్తున్నారు. రహదారి, వంక బ్రిడ్జ్ సరిగా లేకపోవడంతో బస్సు కూడా గత కొన్ని రోజులుగా తిరగడం లేదు. దీంతో విద్యార్థులు పాఠశాలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఆర్అండ్ బి అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు తెలిపారు. విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను గమనించిన హెచ్ మురవణి గ్రామానికి చెందిన సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జింకల దస్తగిరి, టీడీపీ నాయకులు దుమ్మల శివ మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి సహకారంతో రహదారిపై ఉన్న గుంతలకు, దొడ్డిమేకల వంక బ్రిడ్జికి ట్రాక్టర్లతో ఎర్రమట్టి వేసి మరమ్మతులు చేపట్టారు. రహదారులకు ఎర్రమట్టి వేసినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దొడ్డిమేకల వంక బ్రిడ్జి వద్ద పడిన గుంతలకు గ్రావెల్ వేయడంతో ఆర్టీసీ బస్సు రాకపోకలు పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయకులు చాకలి నరసప్ప, చిలక బీమా తదితరులు పాల్గొన్నారు.



రహదారులోని గుంతలకు గ్రావెల్ వేస్తున్న టీడీపీ నాయకులు



రహదారులోని గుంతలకు గ్రావెల్ వేస్తున్న టీడీపీ నాయకులు

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంట అయ్యప్ప స్వామి పడిపూజ

**అనంతపురం, నవంబర్ 12**
హైదరాబాదులోని మియాపూర్‌లో ఉన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇంట వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం జరిగింది. మొదటి నుంచి అయ్యప్ప భక్తుడిగా ఉన్న ఎమ్మెల్యే ఈసారి 25వ పడి దీక్ష తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాదులోని తన నివాసంలో అరుణ్ గురు స్వామి నేతృత్వంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కుమారుడు మణిహాస్ కూడా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు మొత్తం ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లోని వందలాది మంది అయ్యప్ప స్వామి భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భజనలు, కీర్తనలతో ఒక ఆధ్యాత్మిక వాతావరణ ఏర్పడింది. అయ్యప్ప నామస్మరణతో దగ్గుపాటి నివాసం మారుమ్రోగింది. మాలాదారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న సమయంలో మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు. స్వామి కృప వల్లనే తాను ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. ఇప్పటికే 25 సార్లు దీక్ష తీసుకున్నానని.. ఆ స్వామి దయతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పం తీసుకున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## వైసీపీ శ్రేణులతో హోరెత్తిన ఆత్మకూరు

**శ్రీశైలం, నవంబర్ 12**
శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డిలి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు కదం తొక్కాయి. 17 మెడికల్ కాలేజీలను సాధించి జాతికి అంకితం చేసిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఖండిస్తూ శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి నేతృత్వంలో విద్యార్థులు,యువత, వైయస్ఆర్ సీపీ నాయకులు, మహిళలు రోడ్డెక్కారు. ఆత్మకూరు టౌన్ లోని నంద్యాల టర్నింగ్ నుంచి తహసిల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూగతంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన కోటరీకి ధారాదత్తం చేసిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్ర యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను తన స్వప్రయోజనాలకోసం తన మిత్రులకు,బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నాడని నిప్పులు చెరిగారుమెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిర్మించకుంటే వైఎస్ఆర్ సీపీ నేతృత్వంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని శిల్పా చక్రపాణి రెడ్డి హెచ్చరించారుఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు పిపి. మధుసూదన్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి మరియు వైయస్ఆర్ సీపీ నాయకులు ,విద్యార్థులు, యువకులు,మహిళలు ,వైయస్ఆర్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి



వైయస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి





ర్యాలీలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు. తహసీల్దార్కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు





భారీ ఊరేగింపు నిర్వహించిన దృశ్యం. సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

## అబద్దాలు చెప్పడం చంద్రబాబు విజన్

### ఆదోనిని జిల్లాగా చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ..

**ఆదోని, నవంబర్ 12:**
ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టడం, అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క విజన్ అనే మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వ పరం చేయరాదంటూ ఆదోనిలో బుధవారం రోజు వైకాపా కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వైకాపా పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, నాయకులు భారీ ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సభలో మాట్లాడుతూ, విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విధానాలను తీవ్రస్థాయిలో విమర్శించారు. 42 సంవత్సరాల పరిపాలన అనుభవం దానికి తోడు విజన్ ఉన్న నాయకుడని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో ఒక్కటి అంటే ఒక్క మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయలేని ఘనత ఆయనకే దక్కుతుందని ఆయనకే దక్కుతుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడుకు ఎలాంటి విజన్ లేదని అబద్ధాలు చెప్పి మభ్యపెట్టి ప్రజలను పక్కదారి పట్టించి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని హామీలను మరిచిపోవడం ప్రజలను మోసగించడం చంద్రబాబు నాయుడు విజనని అన్నారు. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు కాబట్టే తన ఐదు సంవత్సరాల పాలనలో 17 మెడికల్ కాలేజీ లను ఏర్పాటు చేసి ఐదు మెడికల్ కాలేజీలను పూర్తి చేసి తన ఘనత చాటుకున్నాడని చెప్పారు.

మిగిలిన 12 మెడికల్ కాలేజీలలో రెండు కాలేజీల నిర్మాణం పూర్తయిందని అయితే ప్రైవేట్ పరం చేస్తామని చంద్రబాబునాయుడు మెడికల్ కాలేజీ లను పిపి పద్ధతిలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం చాలా దారుణమైన విషయమని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం అత్యంత ప్రధానమైనది కాబట్టే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు వైద్యం అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం జరిగిందని సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. తండ్రి బాటలోనే తనయుడు నడుస్తూ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు విద్యకు ప్రాధాన్యత ఇచ్చి అనేక పాఠశాలలో మరమ్మతులు, నిర్మించాలని అన్నారు. మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి ప్రభుత్వ సొమ్ములతో ఆసుపత్రిలో నిర్మించి ప్రైవేటు వారికి అప్పగించటం అటువంటిది దారుణమైన విషయమని విమర్శించారు. అందువల్లనే పేద ప్రజలకు విద్య, వైద్యం అందాలనే లక్ష్యంతో మెడికల్ కాలేజీ లను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని వైకాపా పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో పార్టీ కార్యకర్తలే కాకుండా విద్యార్థులు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని చెప్పారు. విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిద్ర నటిస్తుందని విమర్శించారు. విద్యార్థులు మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయకుండా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పురం చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, పేదలకు వైద్యం అందకుండా పోతుందని ఆందోళనను వ్యక్తం చేశారు,

**ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి**

ఆదోని జిల్లా ఏర్పాటు చేయడానికి పూర్తి మద్దతు ఇస్తామని చెప్పారు. ఆదోనిని జిల్లా చేస్తే మరింత అభివృద్ధి అవుతుందని సాయి ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది కాబట్టి ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల్లో కూడా ఆదోని జిల్లా చేయాలని ఆందోళన ప్రారంభమైందని సాయి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదోని జిల్లా ఏర్పాటు ఆందోళనకు పాము పూర్తి మద్దతిస్తామని తాము పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. ఆదోని మండలాన్ని కూడా విభజించి కొత్త మండల చేయడానికి కూడా సంపూర్ణ సహకారం అందిస్తామని సాయి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరము మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయరాదని, ఆదోని ని జిల్లా కేంద్రంగా చేయాలని, ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వైకాపా పార్టీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవో వసుంధరకు వినతి పత్రం అందజేశారు. భారీ ఎత్తున ఊరేగింపు సాగింది.





భారీ ఊరేగింపు నిర్వహించిన దృశ్యం. సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి



రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి భరత్

## గవర్నర్‌కు అపూర్వ స్వాగతం

**ఆదోని, నవంబర్ 12:**
రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి కర్నూలులో ఆత్మీయ స్వాగతం లభించింది. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్‌కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి మంత్రి వర్యులు టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఘనంగా స్వాగతం పలికారు.







రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్

## నేడు చిల్డ్రన్ పార్క్ ప్రారంభోత్సవం

**పుట్టపర్తి, నవంబర్ 12:**
పుట్టపర్తి చిత్రావతి నదీ పరివాహక ప్రాంతంలో రూ.1కోటి 20 లక్షలతో జోయా లుక్కాస్ వారి ఆర్థికసహాయ సహకారాలతో ఏర్పాటుచేసిన పార్కును గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే, పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా ఉదయం 10 గంటలకు అటహాసంగా ప్రారంభించనున్నారు.



నూతనంగా ఎన్నికైన ఏపీటీఎఫ్ నాయకులు

## వేతన సవరణ కమిషన్‌ను నియమించాలి

**ఏపీ టి ఎఫ్ డిమాండ్**

**రోళ్ల, నవంబర్ 12 :**
వేతన సవరణ కమిషన్ ను వెంటనే నియమించి 30 శాతం ఐ ర్ ను ప్రకటించాలని ఏపీ టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యంజారప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో బుధవారం నాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన మండల కమిటీ ని ఎన్నుకొన్నారు. ఏపీ టి ఎఫ్ రోళ్ల మండల గౌరవాధ్యక్షులుగా ఎంఎన్ తిప్పేస్వామి, అధ్యక్షులుగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా వనజమ్మ, శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్లు గా శ్రీనివాసులు, చంద్రబాబు, నాగభూషణ రావు కాసర్యదర్శి గా శ్రీనివాస రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.



కల్లుమర్రి గ్రామంలో ఇళ్ల కోసం సర్వే చేస్తున్న అధికారులు

## కల్లుమర్రిలో ఇళ్ల కోసం సర్వే

**రోళ్ల, నవంబర్ 12 :**
ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, మాజీ ఎం.ఎల్.సి గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కల్లుమర్రి గ్రామంలో ఇల్లు లేని లబ్ది దారులకు నూత గృహాలు కొరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కొత్త ఇళ్లకు ప్రభుత్వ అధికారులు సర్వే చేస్తున్నారు. ఇల్లు లేని లబ్ది దారులకు పక్కా గృహం మంజూరు చేయాలని ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ డిపార్టు మెంట్ అధికారులకు ఆదేశించడం తో ఇల్లు లేని లబ్ది దారులకు ఆవాస్ యోజన సర్వే ద్వారా సర్వే చేసి మొబైల్ యాప్ లో అర్హులైన లబ్దిదారుల వివరాలను గృహం మంజూరు కొరకు అప్లోడ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు ఆయకట్టు సర్పంచ్ పెద్ద మూర్తి నరసన్న డీలర్ మధుసూదన్ నాగభూషణం మారుతీ రెడ్డి తాడన్నగారి నరసన్న ఫీల్డ్ అసిస్టెంట్ సోము, రాజగోపాల్,గోవింద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్ మూర్తి

## వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ విజయవంతం చేయండి

**తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి**

**గుడిబండ , నవంబర్ 13:**
గుడిబండలో గురువారం జరుగు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పేర్కొన్నారు. మండల కేంద్రమైన గుడిబండ లో బుధవారం వాల్మీకి సంఘం నాయకులు, తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామాయణంలో మహర్షి వాల్మీకి పాత్ర ఎంతో ముఖ్యమైనదని అలాంటి మహావ్యక్తి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం, హిందూపురం ఎం పి లు అంబికా లక్ష్మి నారాయణ, బి కే పార్థసారథి లు,రాయదుర్గం, గుంతకల్లు, మడకశిర ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాస్, గుమ్మనూరు జయరాం ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు హాజరైవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వాల్మీకి నాయకులు తెదేపా నాయకులు, ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలనీ అయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా. మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప, సింగల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుంటప్ప, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్, జిల్లా లింగయత్ సాధికార అధ్యక్షుడు దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ నుంచి పలువురి బహిష్కరణ

**హైదరాబాద్, నవంబర్ 12:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభల నిర్వహణ కార్యక్ర మాల కోసం అడహక్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. అలాగే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్కుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితూడి బాపూరావును సంఘం నుంచి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గం బహిష్కరించింది. గత కొంతకాలంగా వీరంతా సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. సంఘం నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో సంఘం ఐక్యతకు భంగం కలిగిస్తున్నారు. ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. కుల, మత, వర్గ ప్రస్తావనలు తెస్తూ సంఘంలో అనైక్యతకు కారణమవుతున్నారు. అంతేగాక సంఘం పేరిట అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. సంఘం సభ్యత్వ రుసుంను దుర్వినియోగం చేశారు. సంఘం వాట్సాప్, ఇతర సోషల్ మీడియా గ్రూపుల్లో సంఘం విభజనకు దారితీసేలా పోస్టులు పెడుతున్నారు. గ్రూపులు, ముఠాలను ప్రోత్సహిస్తున్నారు. పద్ధతి మార్చుకోవాలని అనేక పర్యాయాలు సూచించినప్పటికీ, వారిలో ఎలాంటి మార్పు రాలేదు.

# పల్లె నిద్రతో ప్రజలకు మరింత చేరువగా పోలీసులు

**ఎస్.ఐ వినోద్ కుమార్..**

**దువ్వూరు, నవంబర్ 12 :**
మండల పరిధిలోని భీమునిపాడు గ్రామంలో దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చదువుకొనే



పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వినోద్ కుమార్

సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా ఒక కంట కనిపెట్టాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం - ప్రజల హక్కు కోసం వైసీపీ పోరాటం

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పాతపట్నంలో ర్యాలీ ..**

**పాతపట్నం, నవంబర్ 12:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించాలనే యత్నాలకు వ్యతిరేకంగా పాతపట్నం పట్టణం ఆగ్రహంతో మిన్నంటింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వైసీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశం తో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు, పాతపట్నం నియోజకవర్గ పరిశీలకుడు పాలవలస విక్రాంత్ అధ్యక్షతన సోమవారం పాతపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించారు.వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు ర్యాలీ ప్రారంభానికి ముందు వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ప్రజా సేవలను స్మరించారు. అనంతరం "ప్రజా వైద్యం %-% ప్రజల హక్కు" అని నినదిస్తూ వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని తహసీల్దార్ కార్యాలయానికి వరకు తీసుకెళ్లారు
తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు మాట్లాడుతూ "వైయస్ రాజశేఖరరెడ్డి కలల సాకారం వైయస్ జగన్ గారి పాలనలోనే సాధ్యమైంది. పేదలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయి. ఇప్పుడు ఆ సేవలను ప్రైవేటు చేయాలనే ప్రయత్నం పేదలపై అన్యాయం" అని పేర్కొన్నారు. ప్రజా వైద్యం ప్రైవేటు చేతుల్లోకి



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వెళ్ళనివ్వం ప్రజా వైద్యం ప్రజల హక్కు అని, వైద్య సేవలు లాభాపేక్ష కాదని ర్యాలీలో పాల్గొన్న వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "కోటి సంతకాల ఉద్యమం"లో భాగంగా ఈ ర్యాలీ ప్రజల్లో ఆవేశం రగిలించింది. పాతపట్నం పట్టణం అంతా "ప్రజా వైద్యం మా హక్కు %-% ప్రైవేటీకరణ మాకు అంగీకారం లేదు" అంటూ ప్రతిధ్వనించింది. విద్యార్థులు, మహిళా సంఘాలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని ప్రభుత్వ వైద్య వ్యవస్థ పరిరక్షణకు మద్దతు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

# టిడిపి మండల అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం

**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..**

**పాతపట్నం, నవంబర్ 12:**
పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కే.ఎస్.ఎం. ప్లాజా ప్రాంగణంలో బూత్, క్లస్టర్, యూనిట్ అనుబంధ గ్రామ మండల కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) హాజరై, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజల ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పార్టీకి బలమైన కంచెగా నిలవాలి. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తేనే ప్రజల విశ్వాసం నిలబెట్టుకోవచ్చు, అన్నారు.



సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే మామిడి



పాల్గొన్న టిడిపి నేతలు

గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ముందుండడం ప్రతి బూత్ స్థాయి కార్యకర్త కర్తవ్యం అని చెప్పారు. ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయడంలో బూత్ ఇన్చార్జ్ ల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలిపారు. "అభివృద్ధి, సంక్షేమం రెండూ సమపాళ్లలో సాగాలి. పాతపట్నం నియోజకవర్గం ఇప్పటికే అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోంది. ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం," అని ఆయన అన్నారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, కీలక నాయకులు, కార్యకర్తలు, అలాగే నియోజకవర్గానికి చెందిన బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒకేషనల్ విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

**ఓజేటి కమిటీ సభ్యులు బుచ్చిబ్బాయి..**

**ఎల్ఎన్ పేట, నవంబర్ 12:**
ఒకేషనల్ విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని ఓజేటి శ్రీకాకుళం జోన్- 2 కమిటీ సభ్యులు అందవరపు.బుచ్చిబ్బాయి తెలిపారు. డీవీఈవో ఆదేశాల మేరకు బుధవారం లక్ష్మీ నర్సు పేట కెజీబీవీ ఎం ఎల్ టి ఒకేషనల్ విద్యార్థినీలు ప్రాక్టికల్ నాలెడ్జ్ ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్సులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో విద్యార్థినీలు అవగాహన పెంపొందించుకోవడం వలన సామర్థ్యం పెరిగి మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు.పాఠ్యాంశాలను



మాట్లాడుతున్న ఓజేటి కమిటీ సభ్యులు బుచ్చిబ్బాయి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ పరిశీలిస్తున్న దృశ్యం

ప్రాక్టికల్ ద్వారా సులభతరం గా అర్థమవుతుందని తెలిపారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విద్యార్థీణీలకు నిర్వహించిన ప్రాక్టీకల్ ను ఆయన పరిశీలించారు.శ్రీకాకుళం జోన్ పరిధిలోని తొగరాం,సరుబుజ్జిలి జూనియర్ కళాశాలలు, హిరమండలం, పాతపట్నం జూనియర్ కళాశాలలు, కెజీబీవీలు,ఎల్ ఎన్ పేట కెజీబీవీల ఒకేషనల్ విద్యార్థుల క్షేత్ర స్థాయి ప్రాక్టికల్ పరిశీలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.ఆన్ జాబ్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ ఒకటి నుండి డిసెంబర్ ఒకటి వరకు ప్రోగ్రాం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజీబీవీ ఎస్.ఓఎం. వెంకటాంబిక, ఎంఎల్టి లెక్చరర్ ఎస్.సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వీఆర్ఏ "జెఏసి" వైస్ చైర్మన్‌గా నల్లిపోగు నాగేశం ఎన్నిక

**బద్వేల్, నవంబర్ 12:**
ఏపీ వీఆర్ఏ సంఘాలు జేఏసీ.ఏర్పాటు సమావేశం 11 వ తేదీన విజయవాడ దాసరి భవన్‌లో ఎన్ . పెద్దన్న. అధ్యక్షత జరిగినది. ఈ సందర్భంగా జరిగిన రాష్ట్ర సమావేశంలో ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. ను ఆంధ్రప్రదేశ్ విఆర్ఎ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏ లు సుమారు 20వేల మంది భవిష్యత్తు కొరకు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం ద్వారా సాధించుకొనుటకు గాను వీఆర్ఏ సంఘాలతో కలిసి ఒకే జేఏసీ గా ఏర్పడి తద్వారా సమస్యల సాధనకు నడుం బిగించాలనే ఏకైక దృక్పథంతో సమావేశం నిర్వహించడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి కార్యాచరణకు రాష్ట్రంలోని వీఆర్ఏలు అందరూ భాగస్వాములు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు, వీఆర్ఏ లకు పే స్కేల్ వెంటనే అమలు చేయాలని, నామినీ విఆర్ఎ లను వెంటనే రెగ్యులర్ చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు వెంటనే కల్పించాలన్నారు.



పెద్దన్న, నాగేశం

## జిల్లా కలెక్టర్ శ్రీధర్‌కు సన్మానం

**ఐఐసీ స్టేట్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, గోపవరం జడ్పిటిసి జయరాంరెడ్డి**

**బద్వేల్, నవంబర్ 12:**
కడపజిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్‌ను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి, గోపవరం జడ్పిటిసి జయరాం రెడ్డి లు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి మొక్క అందజేసి దృశ్యాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గోపవరం మండలంలో పలు అభివృద్ధి అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.



## ఉచితంగా వెదురు మొక్కలు పంపిణీ

**రామకుప్పం, నవంబర్ 12**
మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ గడ్డురు గ్రామంలో వెదురు మొక్కలను టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఉచితంగా వెదురు మొక్కలను అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. రానున్న రోజుల్లో వెదురు తో అల్లికలు చేపట్టి ఇతర ప్రాంతాలకు ఎగుమతితో ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అన్నారు.చేనేత కార్మికులు వెదురు మొక్కలను నాటి సంపద సృష్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ చిన్నకృష్ణ, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, రెస్కో డైరెక్టర్ సతీష్, ఏపిఎం శ్రీనివాసులు, ఏపీవో గణేష్, ఐ టి డి పి సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, కోదండ రెడ్డి, రంగనాథం, రామచంద్ర, సుబ్రహ్మణ్యం, తులసీరామ్, మురళి, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



వెదురు మొక్కలు పంపిణీ చేస్తున్న కూటమి నేతలు

## కూటమి ప్రభుత్వంతోనే పక్కా గృహాలు మంజూరు

**రామకుప్పం, నవంబర్ 12:**
సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి గ్రామంలోనూ సొంత ఇంటికి కల సహకారం చేసినందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కెంచనపల్లి గ్రామంలో సామూహిక గృహప్రవేశం నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారాలతో ఇంటి నిర్మాణానికి 2.5 లక్షలు అందిస్తుందన్నారు. ఇల్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, ఏం సి చైర్మన్ రాజు, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, నేతలు రామ్మూర్తి, చిన్నకృష్ణ, కృష్ణ నాయక్, గుర్రప్ప, శ్రీనివాసులు రెడ్డి, వెంకట్రామే గౌడు, నాగభూషణం, రవి రెడ్డి, మహమ్మద్ రఫీ, జయశంకర్, సత్తి, చంద్రశేఖర్ రెడ్డి, శంకరాచలం,కృష్ణారెడ్డి , నవీన్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక గృహప్రవేశం నిర్వమిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మునిరత్నం

## వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అప్రతిష్ఠ చేసింది వైసిపినే..

**మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ..**

**రామకుప్పం, నవంబర్ 12:**
కోట్లాది మంది ఆరాధ్య దైవం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైసిపి పాలకులు కల్తీ నెయ్యితో అప్రతిష్ట పాలు చేశారని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2022 సంవత్సరంలో వైసిపి వై వి సుబ్బారెడ్డి టీటీడీ బోర్డు చైర్మన్ హయాంలో ప్రీమియర్ అగ్రి ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్, వైష్ణవి డైరీ స్పెషాలిటీ లిమిటెడ్, బోలె బాబాలు డైరీలు సరఫరా చేసిన నెయ్యి నుంచి నమూనాలను వెజిటేబుల్ ఆయిల్ కల్తీ జరిగిందన్నారు. 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యితో తిరుమలలో ప్రసాదన్న అప్రవితం చేసి పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా చెప్పుకున్నారన్నారు. కోట్లాది బత్తుల మనోభావాలకు సంబంధించి స్వామి లడ్డు కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు చేసిన సిట్ కల్తీగలను అరెస్ట్ చేస్తుంటే పెద్ద కల్తీ గాళ్లకు వణుకు పుట్టిందన్నారు. అజయ్ కుమార్ అనే వ్యక్తి నడిపిస్తున్న సుగంధ ఆయిల్ మరియు కెమికల్ సంస్థ నుంచి బోలే బాబా 8 కోట్లకు పైగా విలువైన మోనో గ్లీసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్ రసాయనాలు 22- 24 వరకు మధ్య కొనుగోలు చేసింది అన్నారు. సిట్ అధికారుల దుకుడుతో కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ ఎన్నికల్లో భయం పుట్టుకుందన్నారు. తిరుమలలో అంటే కోట్లాదిమంది సెంటిమెంట్ గా అటువంటి విషయంలో అప్రతిష్టపాలు చేయడం సరికాదన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి వెంకటేశ్వర స్వామి శిక్ష పడుతోందని తెలిపారు.





మాట్లాడుతున్న మండల కన్వీనర్ బాణా శ్రీనివాసులు రెడ్డి

# నేడు మండల నాయకు ప్రమాణ స్వీకారం

**సంగం, నవంబర్ 12:**

తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం జరుగుతుందని తెలుగుదేశం మండల కన్వీనర్ వాన శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారి సూచనలు మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ స్థాయి. యూనిట్స్ స్థాయి. గ్రామస్థాయి పూర్తిస్థాయి కమిటీలు పదవులు వచ్చిన ప్రతి నాయకుడు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ పరంగా కట్టుబాటు నిబంధనల ప్రకారం పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గురువారం జరుగు తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశానికి ముందు జాగ్రత్త చర్యగా ఆ పార్టీ నాయకులంతా మౌలిక వసతులపై పరిశీలించారు. వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసుల యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు. ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసులు, జెండా దిబ్బ తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల నరేష్ నాయుడు. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన మతిస్థిమితం లేని వ్యక్తి

**రొళ్ల, నవంబర్ 12 :**



మండల పరిధిలోని బిజి హల్లి గ్రామానికి చెందిన నరసింహామూర్తి గత 12 రోజులుగా కనపడడం లేదని అతని సోదరుడు దేవరాజు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. వివరాలకేళితే నరసప్ప కు ఇద్దరు కుమారులు నరసింహామూర్తి పెద్ద కుమారుడు కాగా దేవరాజు రెండవ కుమారుడు నరసింహామూర్తి కి మతిస్థిమితం లేకపోవడం తో ఇంటి నుంచి బయటకు వెళ్లాడని చుట్టుపక్కల, బంధువులు ఇళ్ల లో వెదికినా దొరకలేదని బుధవారం దేవరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఈమెరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీస్ లు తెలిపారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేయడం బాబు నైజం

**మెడికల్ కళాశాలల**
**ప్రైవేటికరణను అడ్డుకుంటాం..**
**ఆత్మకూరులో ప్రజా ఉద్యమం భారీ ర్యాలీ..**
**ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ..**
**మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి..**

**ఆత్మకూరు, నవంబర్ 12:**

రాష్ట్రంలో ప్రజలకు వ్యవసాయం, విద్య, వైద్యం అందించాలనే సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర కృషి చేశారని, అయితే రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు మాత్రం ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆత్మకూరు పట్టణంలో బుధవారం ప్రజాఉద్యమం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ ద్వారా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదలకు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారని, అందులో ఐదు నిర్మాణాలు పూర్తి కాగా,



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

వాటిలో 5 కళాశాలల్లో అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయన్నారు. పులివెందుల, పాడేరు మెడికల్ కళాశాల పనులుకూడా పూర్తి కాగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 2024-25 వాటిలో తరగతులు కూడా ప్రారంభం కావాల్సి ఉందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50 ఎకరాల విస్తీర్ణంలో ఉండే మెడికల్ కళాశాలలను ఎకరా రూ.100కే ప్రైవేటుకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని, అలా రెండు దశల్లో 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటికరించాలని నిర్ణయించారన్నారు. ఇదే జరిగితే 10 నూతన మెడికల్ కళాశాలలను అప్పనంగా తమ వారికి కట్టబెట్టేలా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల పూర్తిగా రూ.5 వేల కోట్లు వ్యయం చేస్తే చాలని, ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా పీపీపీ పేరుతో ప్రైవేటీకరణపై ఏకపక్షం నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో గోవా, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు మెడికల్ కళాశాలల పీపీ విధానం గురించి ఆలోచన చేసినా తీవ్ర ప్రజావ్యతిరేకతతో ఆ పద్దతిపై వెనక్కు తగ్గాయని, ప్రస్తుతం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా వెనక్కు తగ్గేంత వరకు ప్రజలతో కలసి పోరాటాలు ముమ్మరంగా సాగిస్తామని పేర్కొన్నారు.



ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ప్రజాఉద్యమం చేపట్టిందని, దీనికి గ్రామ స్థాయి నుంచి మండలస్థాయికి అనంతరం నియోజకవర్గ స్థాయికి, జిల్లాస్థాయికి తరువాత రాష్ట్రస్థాయికి కార్యక్రమాలను కొనసాగిస్తామని, దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని, అన్ని మెడికల్ కళాశాలల పనులు పూర్తి చేసి పేద పిల్లలకు వైద్య విద్యను, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వైఎస్సార్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



రోడ్డు పనులు పరిశీలిస్తున్న
ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు

# మడకశిరలో రోడ్డు పనుల పరిశీలన

**ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ..**

**రొళ్ల, నవంబర్ 12 :**

మడకశిర పట్టణం అంబేద్కర్ సర్కిల్ లో జరుగుతున్నా రోడ్డు మరమ్మతు పనులను ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు పరిశీలించారు. మడకశిర పట్టణంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసిన పనులు తప్పా తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పార్టీ నాయకులు ఐదు సంవత్సరాలు మడకశిర పట్టణంలో ఒక్క ఇటుకరాయి కూడా పేర్చలేకపోయారు, మధుగిరి బస్టాండ్ కట్టపైన రోడ్డు మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కూడా వైసిపి ప్రభుత్వం హయంలో విద్యుత్ శాఖ మంత్రి మడకశిర కు ఎన్నిసార్లు వచ్చినా దాన్ని తొలగించక అలాగే వదిలేస్తే మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మడకశిర పట్టణంలో రోడ్డు మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించి పక్కకు అమర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా అంబేద్కర్ సర్కిల్లో గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలు మురికి కాలువ నీళ్లు రోడ్డు మధ్యలో ప్రవహించిన అనేకమంది ప్రమాదాలు జరిగి ఆసుపత్రి పాలైన పట్టించుకోకుండా అలాగే వదిలి వేయడం జరిగింది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంబేద్కర్ సర్కిల్ లో ఉన్నటువంటి మురికి కాలువ నీళ్లు రోడ్డుపైన రాకుండా కల్వర్టులను నిర్మించడం జరుగుతోంది. శరవేగంగా మడకశిర పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రజలు కూటమి ప్రభుత్వానికే మగ్గుచూపుతారని మా మీద ఆదరణ తగ్గిపోతుందని కొంతమంది నేతలు అడుగడుగున అడ్డంకులు సృష్టించిన పనులు ఆపకుండా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

**83 మంది లబ్ధిదారులకు**
**రూ. 80 లక్షల చెక్కుల అందజేత..**
**ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**ఉదయగిరి(వింజమూరు), నవంబర్ 12**

వింజమూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల నుండి సుమారు 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.80 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఎల్లప్పుడూ భావిస్తూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా




లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న
ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

సహాయం అందిస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. గత వైసిపి పాలనలో కేవలం నియోజకవర్గానికి ఏడాదికి ఒకటో రెండో ముఖ్యమంత్రి సహాయ నిధి అందించారు. కానీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో ఎంతమంది నిరుపేదలు ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల వల్ల కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక బలమైన అండగా నిలుస్తుందని అన్నారు. అలాగే, ప్రభుత్వం అందించే ప్రతి పథకమూ నిజంగా అవసరమైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం కూడా ఆ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. లబ్ధిదారులు అందుకున్న ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని, ప్రజల సంతోషమే కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యే లకు ఆనందమని కాకర్ల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామాల వారీగా వచ్చిన లబ్ధిదారులు పాల్గొని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.




లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న
ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్






టిడిపి బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మాట్లాడుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# కన్నుల పండువగా త్రిమూర్తుల ఊరేగింపు

**రొళ్ల, నవంబర్ 12 :**

మండలంలోని ఆర్.గొల్లహట్టి గ్రామంలో కొలువు దీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి,బాలకృష్ణ స్వామి,ఈరప్ప స్వామి త్రిమూర్తుల రెండు రోజుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామివార్ల ఊరేగింపును ఆలయ కమిటీ సభ్యులు కనులపండువుగా నిర్వహించారు. మొక్కుబడి ఉన్న భక్తులు ఆలయాల్లో తలనీలాలను సమర్పించారు. తోలుతా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.అనంతరం స్వామివారికి పుష్పాలంకరణ చేసి గ్రామంలోని పూరవీధులు కూడా వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ప్రతి ఏటా కార్తీకమాసం లో ఈ ఉత్సవాలు నిర్వహించడం అనాయితీగా వస్తుంది.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప,ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల కన్వీనర్ ఈరన్న,మాజీ ఎంపీపీ కృష్ణప్ప, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, వైస్ సర్పంచ్ రాజు, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,యూనిట్ ఇంచార్జ్ మీ సేవ వెంకటేష్,ఆలయ కమిటీ సభ్యుల తరుపున ఘనంగా సన్మానించారు .కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఊరేగింపు ను వీక్షించారు.





స్వాములను ఊరేగిస్తున్న దృశ్యం. టిడిపి నాయకులను సన్మానించిన గ్రామస్థులు

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహాలు ప్రారంభం

**ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం**
**అర్హులందరికీ ఇళ్లు కల్పించేందుకు కృషి**
**ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**ఉదయగిరి(వింజమూరు) నవంబర్ 12 :**

వింజమూరు మండలంలోని బుక్కాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గృహ నిర్మాణ సంస్థ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (%ఖణూా%) పథకం కింద మంజూరైన గృహా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, నూతనంగా నిర్మించబడిన గృహామును రిబ్బన్ కటింగ్ చేసి గృహప్రవేశోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం



నేతన గృహాలను ప్రారంభిస్తున్న
ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

తీసుకొస్తున్న నూతన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే పథకాల గురించి వివరిస్తూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా నిరుపేదలు అర్హులైన కుటుంబాలకు స్వంత గృహం కలిగే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అలాగే తన నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరయ్యేలా తాను కృషి చేస్తానని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలు ప్రతి ఇంటికి చేరేలా పని చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉదయగిరి హౌసింగ్ డిఈఈ సయ్యద్ పీరన్, దుత్తలూరు వర్క్ ఇన్స్పెక్టర్ %ూ%. పోలయ్య, వింజమూరు వర్క్ ఇన్స్పెక్టర్ %ఖ%.సందీప్ రాజ్,డిపార్ట్మెంట్ అధికారులు డీఈవో. ప్రసాద్, బాలాజీ, అన్సర్, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొని నూతన గృహాల నిర్మాణం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.




లబ్ధిదారులకు నూతన గృహాలు అందిస్తున్న
ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# ఉదయగిరి దేశం నేతల్లో జోష్

**పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండ..**
**క్షేత్రస్థాయిలో పార్టీ పదవుల భర్తీ..**
**ఎమ్మెల్యే కాకర్ల..**

**ఉదయగిరి(వింజమూరు), నవంబర్ 12:**

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు యాదవ్ సూచనలతో ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం నాడు వింజమూరు ప్రధాన టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షత వహించగా, నియోజకవర్గంలోని 8 మండలాల ప్రధాన నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, మహిళా నాయకులు వేలాదిమంది కార్యకర్తలు భారీగా హాజరై ఈ వేడుకను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదనీ, ఇది లక్షలాది మంది కార్యకర్తల ఆశయాలు, ఆత్మీయతలు మిళితమైన పార్టీ అని, పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి అండదండని, వారే పార్టీకి నిజమైన సైనికులనీ, వారు ప్రజల్లో పార్టీ పతాకాన్ని



మాట్లాడుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఎగురవేస్తున్నారనీ. పదవులు పొందిన నాయకులు ఆ పదవులను అలంకారప్రాయంగా కాకుండా ప్రజాసేవా సాధనంగా చూడాలని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం వరకు తెలుగుదేశం పతాకం ఎగురవేయడం, ప్రజలకు పార్టీ తీరుతెన్నులు చేరవేయడం మనందరి బాధ్యత. మన సమష్టి కృషితో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కాలేజీ రోడ్డు పనుల పరిశీలన

**పంచాయతీరాజ్ అధికారులు..**

**సంగం, నవంబర్ 12:**

ఐటిఐ కాలేజీ రోడ్డు పనులను బుధవారం నాడు పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరిశీలించారు. ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి. మొదటి విడతగా రోడ్డు నిర్మాణం పనులు చేసేందుకు ఎన్ ఆర్ జి ఎస్ మొదటి విడతగా 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులకు సంబంధించి అక్కడ జరుగుతున్న పనులను పంచాయతీరాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణలోనే కొనసాగుతున్నాయి. ఈ రోడ్డుకు సంబంధించి అధికారుల అంచనాల ప్రకారం కొనసాగుతున్నాయని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

ఇది ఇలా ఉండగా ఈ పంచాయతీ పరిధిలోని అమరపు నాయుడు కండ్రిక వద్ద గతంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ నిర్మాణాలు కొనసాగినాయి. ఆ ఫౌండేషన్ అధినేత లగడపాటి రాజగోపాల్ ఇన్ కంప్లైంట్ ఉన్న రూములను ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఇందుకు సంబంధించినటువంటి నిధులను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించడం జరిగింది. ఇక్కడ జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ అధికారి రామయ్య మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం పనులు 50 అడుగుల వెడల్పు. 125 మీటర్ల



ఐటిఐ కాలేజీ రోడ్డును పరిశీలిస్తున్న
పంచాయతీరాజ్ ఏఈ రామయ్య

పొడవు ఏర్పాటు చేయడం జరిగింది మొదటి దశ పూర్తి అయిన అనంతరం ఈ రోడ్డుపైన సిమెంట్ రోడ్డు వేయాల్సి ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలుపుతున్నారు. అన్ని కూడా జెండా దిబ్బ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల నరేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాణ శ్రీనివాసులు రెడ్డి ఈ పనులు జరిగే చోట పర్యవేక్షణలో కూడా ఉంటున్నారని అధికారులు వెల్లడించారు. వేగవంతంగా చేయాలని అధికారులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

# నెట్ బాల్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైన సుస్మిత

## జాతీయస్థాయిలో హనకన హాల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ హర్షం..

**కనేకల్, నవంబర్ 12:**
మండల పరిధిలోని హనకన హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బోయ సుస్మిత జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ తెలిపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై రెండు రోజుల క్రితం విజయవాడలో జరిగిన అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి నెట్ బల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపడంతో సుస్మిత జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. త్వరలో రాజస్థాన్లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని హెచ్ఎం తెలిపారు. రాజస్థాన్ లో జరిగే పోటీలలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు,పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ విద్యార్థిని ఆశీర్వదించాడు. పాటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు సరితను వేణుగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఆడపిల్ల అని చూడకుండా ప్రతిభకు పట్టం కట్టి విద్యార్థిని క్రీడా పోటీల్లో పాల్గొనడానికి సహకరిస్తున్న బోయ సుస్మిత తండ్రి వసంత్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఈ మధ్యనే ఇదే పాఠశాలలోనే పదవి తరగతి చదువుతున్న గీతారెడ్డి అనే విద్యార్థిని సైతం జాతీయస్థాయిలో అంతరిక్ష శాస్త్రం ప్రపంచాధ్యాయణం అనే అంశంపై ఢిల్లీలో జరిగిన మైత్రి సైన్స్ మేళాలో పెయింటింగ్ కాంపిటీషన్ పోటీలలో జాతీయస్థాయిలో రష్యా శాస్త్రవేత్తల



సుస్మితను అభినందిస్తున్న పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్ ఉపాధ్యాయులు

ద్వారా బహుమతి సైతం అందుకోవడం,జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకోవడం ఈ పాఠశాలకు వన్నెతెచ్చారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో బహుమతులు గెలుపొందడం గర్వంగా ఉందని హెచ్ఎం తెలిపారు. పాఠశాలకు అత్యుత్తమమైన ప్రతిభను అందించే విధంగా చొరవ చూపుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ ను ఆ గ్రామ ప్రజలు విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రధాన ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలకు ఉన్నట్లయితే విద్యార్థినిలలో మానసిక ధైర్యం ఏర్పడి విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తారన్నారు. దీనివల్ల రాష్ట్రం మరింత పురోగతి పదంలో నడుస్తుందన్నారు. ఆటల పోటీల్లోనే కాక చదువులో సైతం చాలా నిబద్ధతతో హెచ్ఎమ్ ఉంటారని విద్యార్థినిల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునయ్య, రవీంద్ర,ప్రసాద్,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి మైత్రి సైన్స్ మేళ పెయింటింగ్ కాంపిటీషన్లో రష్యా శాస్త్రవేత్త చేతుల మీదుగా బహుమతి తీసుకుంటున్న గీతారెడ్డి. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గీతారెడ్డిని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

# రజక ఆకాంక్ష సభలతో రజక సమాజానికి న్యాయం

## రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి ..

**తాడిపత్రి, నవంబర్ 12:**
రజక ఆకాంక్ష సభల ద్వారా రజక సమాజానికి న్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం తాడిపత్రి పట్టణం విచ్చేసి ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రజకుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపై రజక నేతలతో విస్తృతంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి మాట్లాడుతూ రాజమండ్రి, వైజాగ్, ఎన్టీఆర్ జిల్లాలలో నిర్వహించిన మూడు రజక ఆకాంక్ష సభలు విజయవంతంగా ముగిశాయని, రజకుల గుండెల్లో భరోసా నింపాయని తెలిపారు. త్వరలోనే రాయలసీమ వేదికగా అనంతపురంలో రజక ఆకాంక్ష సభ నిర్వహించాలన్న అంశంపై చర్చలు జరిపామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రజక కార్పొరేషన్ ఏర్పడి సంవత్సర కాలమైన సందర్భంలో అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా తాడిపత్రి, గుంతకల్ నియోజక వర్గాలలో కొన్ని గ్రామాలలో పర్యటన చేస్తున్నామని తెలిపారు. రజకుల స్థితిగతులు, ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో తెలుసుకోవడమే కాకుండా, రజకుల వ్యవస్థలో మహిళలు ఎక్కువగా కష్టపడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, మహిళలకు పని విధానంలో కొంచెం మార్పు తీసుకురావడానికి రజక కార్పొరేషన్ ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలనేది ఒక ఆలోచనతోటి గ్రౌండ్ లెవెల్లో రజకుల దగ్గరికి వెళ్ళామని, అక్కడున్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు.

ప్రభుత్వం నుండి ఎలాంటి సదుపాయాలను సేకరించి వాళ్ళవరకు తీసుకెళ్లాలనే ఒక ఆలోచనలో ఇప్పుడు కూటమి ప్రభుత్వము ఆదరణ త్రీ పథకాన్ని తీసుకొచ్చిందని, ఆదరణ త్రీ పథకంలో ఎక్కువగా లబ్ధి పొందుతున్న


మాట్లాడుతున్న రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రి

కుటుంబాలు ఏవైతే ఉన్నాయో అవి రజక కుటుంబాలని తాము అనుకుంటున్నామన్నారు. ఈ ఆదరణ త్రీ మన రజక కుటుంబాలు వినియోగించుకొని వారి జీవన శైలిని, ఆలోచన విధానాన్ని అంటే సోషల్ గా ఎలా డెవలప్ కావాలి, ఫైనాన్సిల్గా ఎలా డెవలప్ కావాలి, మనం ఎలా కేర్ తీసుకోవాలి అనే ఆలోచనతోటి వాళ్ళకి ఏ విధమైన పరికరాలుఇస్తే వీరు ముందడుగు వేయడానికి ఉపయోగపడుతుందని ఆలోచనతోనే ఉన్నామని తెలిపారు. మనకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కరెంట్ 150 యూనిట్లు ఏదైతే ఉందో తాడిపత్రి నియోజకవర్గంలో చాలా తక్కువ మంది వాడుకుంటున్నారన్నారు. ఇప్పుడు సోలార్ సిస్టమ్ ప్లస్ ఎలక్ట్రిసిటీ 150 యూనిట్ల వరకు ఉచితంగా మహిళలు లాండ్రీలో ఏ విధంగా ఉచితంగా వాడుకోవాలనేది కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తాము150 కుటుంబాలతో ఒక యూనిట్ స్టార్ట్ చేయడానికి ఒక ప్రాజెక్ట్ రెడీ చేశామని, 300 కుటుంబాలకు ఉన్న చోట ఒకలాగా యూనిట్లు చేశామన్నారు. రజక సోదరులందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, రజకుల జీవన విధానాన్ని మార్చడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలకు ఇంప్లిమెంట్ చేయడానికి ముందుకు వచ్చామన్నారు. కూటమి ప్రభుత్వమూ, నగర పాలక సంస్థలలో ఒక మోడరన్ ధోభి ఘాటు పెట్టాలనే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. ఎక్కడెక్కడ పెట్టాలనే ఒక ఆలోచనతో, ఆచరణలో కొన్ని విషయాలు తాము సేకరిస్తూ ఉన్నామని తెలిపారు.

రజక కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత కార్పొరేషన్ చైర్మన్,15 మంది డైరెక్టర్లతో కూడుకున్న టీమ్ ఆంధ్రప్రదేశ్ అంతా 26 జిల్లాల్లో పర్యటించామని, ఏ జిల్లాల్లో పొటెన్షియల్ ఎక్కువగా ఉందో తెలుసుకున్నామన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సావిత్రిని తాడిపత్రి పట్టణ రజక సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు సుబ్బరాయుడు, నాగరాజు, నాగ ముని, ఈశ్వరయ్య, ఆదిశేషయ్య, ఎల్లప్ప, అశోక్, బుజ్జి, పాల్గొన్నారు.


రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రిని సత్కరిస్తున్న దృశ్యం

# మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయొద్దంటూ భారీ ప్రదర్శన

## కోటి సంతకాల సేకరణ ప్రత్యేక బలగాల మోహరింపు .. తాసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం..

**యాడికి, నవంబర్ 12 :**
యాడికి మండలం కేంద్రంలో తాడపత్రి నియోజకవర్గం వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్ అభిమానుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు వినత పత్రం సమర్పించారు. బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో 12న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించాలని తెలపడంతో బుధవారం తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. తాడిపత్రి లో నిర్వహించాల్సిన కార్యక్రమానికి టిడిపి ఎమ్మెల్యే. నాయకులు కూడా అభివృద్ధి పేరుతో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పోలీస్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు భాగంగా వైసీపీ నాయకుల ర్యాలీ ప్రోగ్రామునకు యాడికి మండల కేంద్రంలో నిర్వహించడానికి అనుమతించారు. అయితే యాడికిలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ర్యాలీ నకు రావడానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బయలుదేరే సమయంలో ఇంటి వద్దనే పోలీసులు అధికారులు హౌస్ అరెస్ట్ చేశారు. అయితే ర్యాలీ నిర్వహణ నాకు కేతిరెడ్డి పెద్దారెడ్డి రాకపోవడంతో నియోజవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు వైయస్ఆర్ అభిమానులు భారీ సంఖ్యలో యాడికి వైసీపీ కార్యాలయానికి చేరుకున్నారు. నియోజవర్గం వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్ అభిమానులు అంతా కలిసి యాడికి వైసిపి కార్యాలయం వద్ద నుండి

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలయం ప్రైవేటుపరం చేయొద్దంటూ కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా చింతవనం ఆంజనేయస్వామి ఆలయం మీదుగా వైయస్సార్ విగ్రహం వరకు ఈ ర్యాలీ గా నిర్వహించి వైయస్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి అనంతరం తిరిగి తహసిల్దార్ కార్యాలయం నందు ఈ భారీ ర్యాలీ కొనసాగింది.

ఈ ర్యాలీలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేయొద్దంటూ , ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యకర్తలు ప్ల కార్డులు చేత పట్టుకొని ఒకవైపు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రవేశపెట్టిన మెడికల్ కళాశాలలు ఏ విధంగా యువతకు



యాడికిలో భారీ ర్యాలీ నిర్వహించిన వైకాపా నేతలు, కార్యకర్తలు



వైయస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైసిపి నాయకులు.


తాసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

ప్రయోజనం అవుతుందో , ప్రస్తుతము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న విధానాల వలన ప్రతిభ కలిగిన నిరుపేద యువతకు జరిగే నష్టం గురించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తహసిల్దార్ కార్యాలయం బయట ప్రధాన రహదారిపై నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల కోసం 2019 నుండి 24 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐదు సంవత్సరాల లో రెండు సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలాకుతలం కాగా మిగిలిన మూడు సంవత్సరాల లోనే పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కళాశాల అందులో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభం చేశారు మిగతా 12 మెడికల్ కళాశాలలో 70 శాతం పూర్తి అయ్యాయని వాటినే ఈ ప్రభుత్వం పూర్తి చేయకుండా మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలని నాయకులు కోరారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమం లో వైసిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి. మండల వైస్సార్సీపీ కన్వీనర్ ఎమ్. సంజీవరాయుడు. బొంబాయి రమేష్ నాయుడు. నాయకులు బాల రమేష్ బాబు. బ్రహ్మానందరెడ్డి. పెద్దపప్పూరు ఎంపీపీ రామయ్య. పెద్దవడుగూరు వైసీపీ కార్యదర్శి శరభారెడ్డి. వైసిపి జిల్లా మహిళ కార్యదర్శి నాగూరు షరీఫా. మహిళమహిళ రేవంతి. కాసా చంద్రమోహన్.అవుకు నాగ రాజు. రామ్మోహన్. తలారి నాగేష్.రాగుల వెంకటరామిరెడ్డి. శివ కేశవరెడ్డి పద్మనాభారెడ్డి.కేశవరెడ్డి. ఆలూరు రమేశరెడ్డి. బాల గంగయ్య. దేవనాథరెడ్డి వెంకటశివారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.ఓబుళరెడ్డి రాముడు. భాస్కరరెడ్డి. చలమారెడ్డి. మల్లికార్జున మారుతీకుమార్ కొట్టాంరామకృష్ణ. రామిరెడ్డి. ప్రసాద్ రెడ్డి. నిట్టూరు రామాంజులరెడ్డి చలపతిరెడ్డి. జయకృష్ణ. కొత్తపల్లి రాజారెడ్డి. జగన్మోహనరెడ్డి రుక్మానందరెడ్డి. పద్మనాభం రెడ్డి. భాస్కర్ రెడ్డి.రంగా ఉపేంద్ర గౌడ్. సుదర్శన్. శివప్రసాద్. సాంబశివుడు. రసూల్. పటాన్ ఫారుక్. రోసి రెడ్డి. శేషిరెడ్డి. రంగస్వామి యాదవ్. రామాంజనేయులు కోట చౌదరి. శ్రీ రంగ. చిన్న. కొండారెడ్డి. లక్ష్మిరెడ్డి నాగేంద్రారెడ్డి.దేవేంద్ర.మోపిరెడ్డి వాసుదేవరెడ్డి. పెద్దవడుగూరు మండలం గూడూరు సూర్యనారాయణరెడ్డి వెంకటస్వామి గౌడ్ రంగస్వామి.గోవర్ధనరెడ్డి రామ్మూర్తిరెడ్డి. పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ రాజు మండల టిడిపి నాయకులు

# ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులును కలిసిన ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ రాజ్


**కనేకల్, నవంబర్ 12:**
సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా కనేకల్ టిడిపి క్లస్టర్ ఇన్చార్జిగా ఉన్న ఆనందరాజ్ను నియమించింది. అందుకు సహకరించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులును బుధవారం రాయదుర్గంలోని ఆయన నివాసంలో మండల టిడిపి నాయకులతో కలిసి ఆనంద్ రాజ్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి ఆనంద్ రాజ్ చేసిన సేవలను గుర్తించి ఉప్పర సంఘం డైరెక్టర్ గా నియమించిందని ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. పార్టీకి నమ్మకంతో విశ్వాసంతో పని చేసిన ప్రతి కార్యకర్తకు విలువతో కూడిన గుర్తింపు ఉంటుందని కాబట్టి అందరూ కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని ఉన్నారు. ప్రభుత్వం అందించిన ఈ పదవికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆనంద్ రాజ్ అన్నారు. అదేవిధంగా కనేకల్ చెందిన కొంతమంది టిడిపి అభిమానులు కనేకల్ క్రాస్ లోని ఆనంద రాజ్ ఇంటికి సాయంత్రం సమయంలో వెళ్లి ఉప్పర సగర సంఘం డైరెక్టర్ అయినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ లాలెప్ప, చంద్రశేఖర్ గుప్తా, మాబు సాబ్, వన్నారెడ్డి,చాంద్ బాషా, బిటి రమేష్,నాగప్ప,నాగరాజు, 130 బూత్ కన్వీనర్ అల్తాఫ్, మాబు,మన్సూర్,లాల్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనంద్ రాజ్ను కలిసిన టిడిపి అభిమానులు

# ఎస్ఎ-1 పరీక్షలు పరిశీలన

## మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్

**రొళ్ల, నవంబర్ 12:**
మండలంలోని కే.బ్యాడిగెర,లక్కప్పనపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 పరీక్ష విధానాన్ని పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్ పరిశీలించారు. బుధవారం మండలంలోని పాఠశాలను పరిశీలించి తనిఖీ నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు. విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి రుచి చూడడం జరిగిందన్నారు విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమై జవాబులను అసిస్మెంట్ పుస్తకాల్లో రాయాలని సూచించారు ఉపాధ్యాయులు ప్రశ్న పత్రాన్ని గట్టిగా చదివి వినిపించి అర్థమయ్యేటట్లు వివరించాలని విద్యార్థులు కూడా ప్రశ్నపత్రాన్ని చదవడానికి అవకాశం కల్పించాలన్నారు.ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలో విద్యార్థులకు సూచించాలని బహుళైచ్చిక ప్రశ్నలకు సమాధానాలు ఎలా ఎన్నుకోవాలో వివరించాలన్నారు ఏదైనా ప్రశ్నకు జవాబు రాయకుండా ఖాళీగా ఉండకుండా వారికి వచ్చిన జవాబును రాయించాలన్నారు . రాబోవు పరీక్షలన్నీ ఇలానే ఉంటాయని తెలియజేసి వాటికి జవాబులు రాయించడానికి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు పరీక్షలు ముగిసిన వెంటనే జవాబు పత్రాలను దిద్ది మార్కులను రిజిస్టర్లు,ఆన్లైన్ నందు నమోదు చేయాలని ఉపాధ్యాయులు అందరూ పైసూచనలు తప్పక పాటించాలన్నారు.



పరీక్షలు రాయడం పై విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్. మధ్యాహ్న భోజనాన్నీ పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్

# వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం

## కోటి సంతకాల సేకరణ కోట్లాది ప్రజల ఆకాంక్ష.. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరంలో నిరసన ర్యాలీ..

**బత్తలపల్లి, నవంబర్ 12:**
రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం ధర్మవరంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించారు. స్థానిక ఎస్బీఐ కాలనీ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా కొనసాగి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసనతో ముగిసింది.?ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ఇంతటి దౌర్భాగ్యపు ప్రభుత్వాన్ని ప్రజలు మునుపెన్నడూ చూడలేదని విమర్శించారు.పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందాలనే లక్ష్యంతో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ. 8,400 కోట్ల వ్యయంతో 17 మెడికల్ కాలేజీలను నిర్మించేందుకు చర్యలు చేపడితే, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేటీకరణ చేసి చరిత్రహీనుడిగా మారారని ఆరోపించారు.?గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని, జగన్ ప్రభుత్వం మూడేళ్లలో 17 కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు.ఈ సంకల్పం సాకారమై ఉంటే వేలాది మంది పేద విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్య, లక్షలాది మంది పేద రోగులకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అంది ఉండేదని కేతిరెడ్డి పేర్కొన్నారు.?అయితే,ప్రస్తుత ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో అతి తక్కువ ధరకు ఈ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి పేదలకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు.ధర్మవరం ప్రజలకు మంత్రి సత్యకుమార్ ఇచ్చిన 'నజరానా' మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణేనని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైద్య కాలేజీల ప్రైవేటీకరణ ఈ ప్రజా వ్యతిరేక చర్యకు


వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు



ప్రజా ఉద్యమంలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

నిరసనగా వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమం నిర్వహించామన్నారు. కోటి సంతకాల సేకరణ ఒక కార్యక్రమం కాదని కోట్లాదిమంది ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తుంద న్నారు. ధర్మవరం నియోజకవర్గం నుండి 70 వేలకు పైగా కోటి సంతకాల సేకరణ చేపట్టామని త్వరలో మరింత మందితో కార్యక్రమం నిర్వహించి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ధర్మవరం నియోజకవర్గ పరిశీలకుడు నార్పల సత్యనారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ సభ్యులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమతం ఈశ్వరయ్య,సత్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, నియోజవర్గ కల్చరల్ విభాగం అధ్యక్షులు షరాబ్ యోగానంద చారి, జిల్లా కమిటీ సభ్యులు, నియోజవర్గ కమిటీ సభ్యులు, మండల అనుబంధ విభాగాల సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె కేంద్రంగా కిడ్నీ రాకెట్ ముఠా


కిడ్నీ రాకెట్‌లో డాక్టర్ ఆంజనేయులు, బ్రోకర్లు సత్య, పద్మ

**పేదల అవయవాలే**
**పెట్టుబడిగా వ్యాపారం..**
**తెలుగు రాష్ట్రాలతో పాటు గోవా,**
**తమిళనాడు ప్రాంతాలలో విస్తరణ..**
**కిడ్నీ ట్రాన్సఫరెంట్ ఆపరేషన్లు**
**నిర్వహించిన గ్లోబాల్ హాస్పిటల్ సీజ్..**
**డయాలసిస్ కేంద్రాల**
**ఇన్‌చార్జిలే సూత్రదారులు..**
**కిడ్నీ ఆపరేషన్ వికటించి**
**మరణించిన యమున..**
**బ్రోకర్ల మధ్య కుదరని**
**ఆదాయ పంపకాలు..**
**112 ద్వారా పోలీసులకు ఫిర్యాదుతో**
**వెలుగులోకి వచ్చిన వైనం..**
**మదనపల్లె కిడ్నీ ముఠా వెనుక**
**భయం గొలిపే వాస్తవాలు..**

మదనపల్లె, నవంబరు 12 :
అన్నమయ్య జిల్లా మదనపల్లె కేంద్రంగా పేదల అవయవాలే పెట్టుబడిగా కిడ్నీ రాకెట్ వ్యాపారం బట్టబయలు అయింది. తెలుగు రాష్ట్రాలతో పాటు గోవా, తమిళనాడు ప్రాంతాలకు కిడ్నీ రాకెట్ ప్రయోగ వ్యాపారం మూడుపువ్వులు, ఆరుకాయలుగా విస్తరించాయి. మదనపల్లె, కదిరి, పుంగనూరు డయాలసిస్ కేంద్రాల ఇన్‌చార్జిలే సూత్రదారులుగా.. వ్యవహరిస్తున్నారు. వీటంతటికీ అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం గొల్లపల్లి వీధి బ్యాంకర్స్ కాలనీలో ఏడాది కితం ప్రారంభమైన గ్లోబాల్ హాస్పిటల్‌లో అనధికార కిడ్నీ ట్రాన్సఫరెంట్ ఆపరేషన్లు యధేచ్ఛగా జరుగుతున్నట్లు పోలీసులు, అధికారులు చెబుతున్నారు. రెండురోజుల కితం ఇదే గ్లోబాల్ హాస్పటల్‌లో అనధికారికంగా నిర్వహించిన కిడ్నీ ట్రాన్స్‌ఫరెంట్ ఆపరేషన్ వికటించింది. విశాఖపట్నం జిల్లా మధురవాడకు చెందిన 29 ఏళ్ళ యమునా మృతిచెందింది. మృతదేహాన్ని విశాఖకు తరలిస్తూ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్, యమునా ప్రియుడు సూరిబాబు వారి మధ్య ఆర్థిక లావాదేవీలలో తేడా వచ్చింది. దీంతో మృతదేహంతో తిరుపతి చేరుకున్న సూరిబాబు 112కి డయల్ పోలీస్‌కి ఫిర్యాదు చేశారు. దీంతో అసలు విషయాలు బట్టబయలు అయ్యాయి.
అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పెద్ద ఎత్తున అక్రమ కిడ్నీ మార్పిడి ముఠా చాలా పెద్ద స్థాయిలో ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. విశాఖపట్నం మధురవాడకు చెందిన 29 ఏళ్ల యమున కిడ్నీ డోనర్ గా ఒప్పుకుని గ్లోబల్ మల్టీ–స్పెషాలిటీ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకున్న సమయంలో మరణించడంతో ఈ రాకెట్ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ అనుమతి లేకుండా స్థానిక బ్యాంకర్స్ కాలనీలో నడుస్తున్న గ్లోబాల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరిశీలించి మూసివేశారు. పోలీసుల అదుపులో డాక్టర్లు, బ్రోకర్లు కలపి ఏడుగురు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. లక్షలాది రూపాయల లావాదేవీలు, మత్తు మందులు ఇచ్చి డొనర్లను మోసం చేసిన ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నారు. ముఠా తెలుగు రాష్ట్రాలకు విస్తరించినట్టు తేలడంతో, పోలీసు బృందాలు ఉమ్మడి విశాఖ, చిత్తూరు జిల్లాల ప్రాంతాల్లో రైడ్స్


మీడియాతో మాట్లాడుతున్న సీఐ రాజారెడ్డి


మాట్లాడుతున్న అన్నమయ్య జిల్లా వైద్యశాఖ అధికారులు


డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జ్ బాలరంగడు


కిడ్నీ ఆపరేషన్ అనంతరం మృతిచెందిన యమున



మదనపల్లె : గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను సీజ్ చేస్తున్న జిల్లా వైద్య అధికారులు .డయాలసిస్ సెంటర్

నిర్వహిస్తున్నారు. మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రి దయాలిసిస్ ఇన్‌చార్జ్ బాలరంగడు, కదిరి డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జ్ మెహతాజ్, పుంగనూరు డయాలిసిస్ సెంటర్ ఇన్చార్జ్ బాలాజీ నాయక్ ఈ ముఠాకి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. వీరు డయాలిసిస్ కోసం వచ్చే ధనిక రోగులను గుర్తించి, "కిడ్నీ ఏర్పాటు చేస్తాం, కానీ డబ్బు ఖర్చు అవుతుందని" ఒప్పందాలు కుదుర్చుకునేవారు. విశాఖపట్నం మధురవాడకు చెందిన బ్రోకర్లు పెల్లి పద్మ, కాకర్ల సత్య, వెంకటేశ్లతో చేతులు కలిపారు. వీరు పేదలను , ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారిని కిడ్నీ డొనర్లుగా డబ్బులు ఆశపెట్టి అంగీకరింప చేసేవారు.
గ్లోబల్ హాస్పిటల్లో డాక్టర్ శశ్వతి, మధ్యవర్తి నీరజ్‌ల మధ్య ఈ రాకెట్‌ను కొన్ని నెలలుగా రహస్యంగా నడుపుతున్నారు. ఆస్పత్రి ప్రభుత్వ అనుమతి లేకుండా కిడ్నీ ట్రాన్స్‌ఫరెంట్లు చేస్తూ, లక్షల రూపాయల లావాదేవీలు జరుపుతున్నట్టు ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గ్లోబాల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండీ తండ్రి డాక్టర్ ఆంజనేయులు అన్నమయ్య జిల్లా డీసీహెచ్ఎస్ అధికారి కావడంతో, ప్రభావాన్ని ఉపయోగించి అనుమతులు అవసరం లేకుండా చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి, గోవా, తమిళనాడు వంటి ప్రాంతాలకు కూడా ముడిపడి ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.

**మలుపు తిరుగుతున్న కిడ్నీ రాకెట్ వ్యవహారం..**

యమునను పిక్నిక్ పేరుతో మాయమాటలు చెప్పి తీసుకొచ్చి కిడ్నీలు కోసి అమ్మేసి, ఆమె ప్రాణాలను హరించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కిడ్నీ రాకెట్ ముఠా చేతిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ మధురవాడకు చెందిన యమున సూరిబాబు భార్య కానే, కాదని యమున తల్లిదండ్రులు సూరమ్మ, నరసింగరాజు బుధవారం మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద మీడియాకు చెప్పి బోరున విలపించారు. ఈనెల ఆరవ తేదీన అరకులోయ పిక్నిక్ వెళ్లాలని సూరిబాబు మాయమాటలు చెప్పి మదనపల్లెకు తీసుకువచ్చారని కిడ్నీ రాకెట్‌లోని మధ్యవర్తులపై మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు మండిపడ్డారు. కిడ్నీ రాకెట్ బ్రోకర్లు అయిన కాకర్ల సత్య, పెళ్లి పద్మ, వెంకటేశ్వర్లు ఇంకొందరు పథకం ప్రకారం బాధితురాలిని అర్ధరాత్రిలో మదనపల్లె పట్టణం గొల్లపల్లివీధి ఎస్‌బీఐ కాలనీలో ఏడాది కితం వెలసిన గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆదివారం ఆపరేషన్ చేసి కిడ్నీలు తొలగించడంతో చనిపోయినట్లు తమకు ఫోన్ చేసి చెప్పినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. యమునకు భర్త బాలకృష్ణ చనిపోవడంతో విశాఖలోని ఓ పత్రికలో పని చేస్తోందని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు కిడ్నీలు అమ్ముకోవాల్సిన అవసరంలేదని మాకు డబ్బు కొరత లేదని ఆ తల్లిదండ్రులు విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలసి వేసింది. పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టి అసలు దోషులను పట్టుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

**పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతాం – సీఐ రాజారెడ్డి**

వైజాగ్ జిల్లా ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామానికి చెందిన యమునకు భర్త బాలకృష్ణ ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందాడు. గాజువాక మండలానికి చెందిన పద్మ, సత్యలకు మదనపల్లి దయాలసిస్ కేంద్రంలో పని చేసే బాలరంగడు, కదిరి డయాలసిస్ కేంద్రంలో పనిచేసే మెహరాజ్‌లతో పరిచయం ఉంది. వీరు యమునను నమ్మించి మదనపల్లెకు తీసుకువచ్చి గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ ఆపరేషన్ వేయించారు. ఆపరేషన్ సమయంలో యమున చనిపోవడంతో మృతదేహాన్ని తిరుపతికి తరలించారు. మృతురాలి తల్లి అదే గ్రామానికి చెందిన సూరిబాబుకు సమాచారం ఇవ్వడంతో సూరిబాబుకు అసలు విషయం విషయం తెలిపారు. మృతురాలి తల్లి సూరమ్మ 112 పోన్ చేయగా తిరుపతి ఈస్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టి మదనపల్లి టూటౌన్‌కు సమాచారం అందించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం చిత్తూరు జిల్లా డిసిహెచ్ఎస్ ఆంజనేయులు, కిడ్నీ ఆపరేషన్ చేసిన బయటి డాక్టర్ ఒకరు, పద్మ, సత్య, సూరిబాబు, బాల రంగడు, మెహరాజ్ లను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై చీటింగ్, మానవ అవయవాల అక్రమ రవాణా, హత్య తదితర సెక్షన్లపై కేసు నమోదు చేసి.. పై అధికారుల ఆదేశాలతో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని మీడియాకు వివరించారు.

**గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సీజ్..**

అన్నమయ్య జిల్లా వైద్యవిధాన పరిషత్ సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు విధులు నిర్వర్తిస్తూనే.. కుమారుడు ఆర్థోపెడిక్ వైద్యనిపుణులుగా డాక్టర్ అవినాష్ గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నడుపుతున్నారు. కోడలు డాక్టర్ శాశ్విత మదనపల్లె జిల్లా ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఏడాది కితం నూతన భవనంలో ఆసుపత్రి ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో ఆంకాలజీ డాక్టర్ లేకుండా కిడ్నీ ట్రాన్స్‌ఫరంట్ ఆపరేషన్లు నిర్వహించడం చట్టవిరుద్ధమైనది. అయితే గోవా, తమిళనాడు, తెలుగు రాష్ట్రాలకు చెందిన డయాలసిస్ రోగులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాలలో చికిత్సలు చేయించుకుంటు ఉపశమనం తాత్కాలిక పొందుతున్నారు. ఈ క్రమంలో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోని డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జ్ బాలరంగడు, కదిరి డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జ్ మెహతాజ్, పుంగనూరు డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జ్ నాయక్ రోగుల పర్యవేక్షణ చేస్తూ.. ఉపశమనానికి సలహాలు ఇస్తుంటారు. ఈక్రమంలో బ్రోకర్లు సత్య, పద్మ, వెంకటేష్ వంటి కొందరు ధనిక రోగిగ్రస్తులకు కిడ్నీ అవసరంపై ఆరాతీస్తూ.. విశాఖ, గోవా, తమిళనాడు ప్రాంతాల పేదలను ఎరవేస్తుంటారు. మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ శాశ్విత ఇటీవల నియమితులయ్యారు.
ఆ హెూదాలో డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలిస్తూ.. కిడ్నీలు అవసరమైన వారు ఇన్‌చార్జ్ బాలరంగడు ద్వారా కొంతమేరకు అనగా 15 నుంచీ 20లక్షల రూపాయల వరకు అడ్వాన్స్‌గా సొమ్ములు తీసుకున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో భాగంగా గోవాకు చెందిన రంగరాజన్‌కు, విశాఖకు చెందిన యమునా కిడ్నీ ట్రాన్స్‌ఫరంట్ చేయడానికి ఒప్పందం జరిగింది. ఈక్రమంలో ఆదివారం రాత్రి యమునాకు కిడ్నీ తొలగింపు ఆపరేషన్ జరిగినా.. ఆమె ప్రాణాలు కోల్పోవడం.. గుట్టు రట్టు అయింది. దీనిపై అన్నమయ్య డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు, డెమో డాక్టర్ దేవశిరోమణి, అపోలో రీజినల్ మేనేజర్ ముఖేష్, 104 జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ రాజగోపాల్ విచారణ కమిటీ బుధవారం మదనపల్లెకు చేరుకుంది. ముందుగా డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పరిశీలించి సీజ్ చేశారు.


కిడ్నీ ఆపరేషన్‌లో మరణించిన యమునా.. (కుడివైపు ఆఖరి ఫోటో). అమ్మనాన్న, తమ్ముడు నాగేంద్ర, అతనిభార్య, యమున కుమారుడు. మీడియాతో మాట్లాడుతున్న యమునా తల్లి సూరమ్మ, తమ్ముడు నాగేంద్ర

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల తనిఖీ

## డిప్యూటీ ఎంపీటీవో. శశికళ..

యాడికి, నవంబర్ 12 :
యాడికి మండల పరిధిలోని యాడికి, నగరూరు. రాయలచెరువు గ్రామం సచివాలయం. చెత్త నుండి సంపద తయారు కేంద్రములో బుధవారం డిప్యూటీ ఎంపీటీవో శశికళ తనిఖీ చేశారు. బుధవారం నగరూరు గ్రామ సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రం (డంపింగ్ యార్డ్) లో డిప్యూటీ ఎంపీటీవో శశికళ పరిశీలించి పొడి చెత్త తడి చెత్త వేరుచేసి వాటిలో వాన పాములు వదిలి ఎరువులు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సలహాలు ఇచ్చారు. అక్కడ వేసిన టెంకాయ చెట్లను పరిశీలించి బాగా పెంచాలని తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టికలు. ఇంటి పన్ను కోలాయి పన్ను తదితర రికార్డులు తనిఖీ చేశారు. రాయల చెరువు చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని సచివాలయాన్ని తనిఖీ చేశారు సిబ్బందికి చెట్లను పెంచాలని గ్రామ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి గ్రామంలో చెత్త బయట వేయకుండా బుట్ట వేయాలని పంచాయతీ సిబ్బంది వచ్చినా వెడల బండి లో వేయాలని సూచించారు. కాల్వలను పరిశుభ్రంగా చేయాలని ప్రజలకు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించాలని. అనంతరం యాడికి లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పరిశీలించారు అయితే అందులో వేసిన ఆకుకూరలు కూర కాయలు పళ్ళ చెట్లు పూల చెట్లను ఎంతగానో అలంకరించి పచ్చదనంతో నింపగా వాటిని గొర్రెలు మేశాయని గొర్రెల యజమానులపై ఫిర్యాదు చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో శశికళ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీటీవో శశికళ తో గ్రామ సర్పంచ్ పండు అనురాధ పాటు కార్యదర్శి . ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




గొర్రెలు మేసిన మొక్కలను పరిశీలిస్తున్న డిప్టిక్ ఎంపీటీవో శశికళ



ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిగిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ. నగురూరు సచివాలయాన్ని లో రికార్డులను తనిఖీ చేస్తున్న డిపిటిక్ ఎంపీడీవో శశికళ

# రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ .**

గుత్తి, నవంబర్ 12:
రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం గుత్తి మండలంలోని కరిడికొండ, ఊబిచెర్ల గ్రామాల్లోని చీనీ, బంతి పూల, మరియు దానిమ్మ తోటలను సందర్శించి, రైతులతో ముచ్చటించి, ఆయా ఉద్యాన పంటలలోని సాధక బాధలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని మరియు రైతులు డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులను వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు. చీని పంటలో కొత్త రకాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం గుత్తి కోటలోని బ్రిటిష్ సమాధులను, దత్త మండలాల కలెక్టర్ మన్రో సమాధిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. గుత్తి కోటకు రోడ్డు మార్గాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించి తక్కువ ఖర్చుతో పురాతన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేసేలా ప్రణాళికను రూపొందించాలని పురావస్తు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


కరిడికొండ ఊబి చర్ల గ్రామాల్లో పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్


కరిడికొండ ఊబి చర్ల గ్రామాల్లో పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్



# బెడ్‌సీన్స్ చేసేటప్పుడు నలగాల్సిందే..!

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిల్లై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత



ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!

# 38 ఏళ్ల తర్వాత శివ రీరిలీజ్




ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్

నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.

# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని–అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.